## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly

BADAR

Qadian

Telugu

సంపుటి 5

సంచిక 14

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**02 ఏప్రిల్ 2020, 08 షహబాన్ 1441, హి.ఖ, 02 షహాదత్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَمَا كَانَ اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ
وَلٰكِنَّ اللّٰهَ يَجْتَبِيْ مِنْ رُّسُلِهٖ مَنْ يَّشَآءُ
فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَاِنْ تُؤْمِنُوْا
وَتَتَّقُوْا فَلَكُمْ اَجْرٌ عَظِيْمٌ

“ రహస్యములను మీ అందరికి తెలియజేయుట అల్లాహ్ పద్ధతి కాదు. అల్లాహ్ తమ ప్రవక్తలలో ప్రీతి పాత్రుడైన వానిని ఎన్నుకొనును. కనుక అల్లాహ్‌ను అతని ప్రవక్తలను విశ్వసింపుడు. మీరు విశ్వసించి ధర్మ బద్ధులైవున్నచో మీకు గొప్ప ప్రతిఫలము లభించును.” (ఆలే ఇమ్రాన్: 180).

**తన జీవితంలో దేవునితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్న వాడే దోషి అనబడును.**

**దేవునితో ఎవరైన తమ ఆచరణల ద్వారా అయిష్టతను వ్యక్తపర్చినచో దేవుడు కూడ అతనిపట్ల అయిష్టతను వ్యక్తపర్చునని తెలుసు కొనుము. ఒకవేళ మానవుడు దేవున్ని ప్రేమించినచో, నీటి వలే దేవుని వైపు ప్రవహించవలెను. అప్పుడతనిని దేవుడు తప్పక కరుణించునని అర్థం చేసుకొనుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### నా మాటలను ప్రక్కన పెట్టకండి:

బాగా గుర్తుంచుకొనుము, ఒకరోజు తప్పకుండా దేవుని వద్దకు వెళ్ళ వలసి ఉందనే విషయాన్ని నిజమని నమ్ముము. కావున ఒకవేళ మనం ఇక్కడి నుండి ఉత్తమమైన స్థితిలో అక్కడి వెళ్ళినచో ఆ ప్రయాణం మనకు శుభకరముగా, ఆనందమయంగా ఉండును. లేనిచో చాలా భయంకరముగా ఉండును. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, మానవుడు చెడు స్థితిలోకి జారుకున్నచో అతని నరకం ఈ ప్రపంచము నుండే ప్రారంభ మవుతుంది. అనగా తుది శ్వాస విడుచు స్థితిలోనే అందులో మార్పులు సంభవించును. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఇన్నహు మన్ యఅతి రబ్బహు ముజ్‌రిమన్ ఫ ఇన్నలహు జహన్నమ లా యమూతు ఫి హా వ లా యహ్‌యా (తాహా: 75) అనగా ఏ వ్యక్తి అయినా దోషిగా వచ్చినచో అతని కొరకు ఒక నరకం గలదు. అందులో అతడు చనిపోడు, బ్రతికి ఉండడు. ఎంతటి స్పష్టమైన విషయం ఇది. అసలైన మాధుర్యం, జీవిత పరమార్థం ఆనందములోనే ఉంటుంది. ఒక విధముగా చూసినచో ఈ స్థితిలో ఉన్నవారినే సజీవులుగా భావిస్తుంటారు. వారు అన్ని రకాల సౌకర్యాలతో, ప్రశాంత వాతవరణంలో ఉంటారు. ఒకవేళ వారు ఏదేని బాధకు గురైనచో ఉదా॥ పొత్తికడుపు నొప్పి లేదా దంతాల నొప్పికి గురైనచో వారి స్థితి మృతుల కన్న దయనీయంగా ఉంటుంది. అలాంటి స్థితిలో వారు బ్రతికి ఉన్నవారిగా గాని మృతులుగా గాని పరిగణించబడరు. కావున ఈ చిన్న ఉదాహరణతోనే నరకంలో ఎంత భయంకరమైన స్థితి ఉంటుందో అర్థం చేసుకోవచ్చును.

### తన జీవితంలో దేవునితో అనుబంధాన్ని తెంచుకున్న వాడే దోషి:

తన జీవితంలో దేవునితో ఉన్న అనుబంధాన్ని తెంచుకున్న వాడే దోషి అనబడును. దేవునికి అంకితమై పొమ్ము, సత్యవంతులతో స్నేహం చేయుము అని అతడు ఆదేశించబడ్డాడు. కాని అతడు మనోవాంచలకు బానిసగా మారిపోయాడు. దుష్టులతో, అల్లాహ్ మరియు అతని ప్రవక్తలతో శత్రుత్వమును పెంచుకున్న వారితో స్నేహం చేసెను. ఒక విధముగా చూసినచో అతడు తన ఆచరణల ద్వారా దేవునితో అనుబంధాన్ని తెంచుకున్నట్లు నిరూపించాడు. మానవుడు ఏ దిశకు అడుగులు వేయునో అట్టి భిన్న దిశ నుండి అతడు దూరం చేయబడడం దైవ సాంప్రదాయం. అతడు దేవుని నుండి వేరై, కేవలం మనోవాంచలకు బానిసగా మారినచో అల్లాహ్ తాలా స్వయముగా అతని నుండి దూరమగును. మనో వాంచలతో అతని అనుబంధం పెరిగిన కొద్ది, దేవుడు అతని నుండి దూరమగును. ............ కావున దేవునితో ఎవరైన తమ ఆచరణల ద్వారా అయిష్టతను వ్యక్తపర్చినచో దేవుడు కూడ అతనిపట్ల అయిష్టతను వ్యక్తపర్చునని తెలుసు కొనుము. ఒకవేళ మానవుడు దేవున్ని ప్రేమించినచో, నీటి వలే దేవుని వైపు ప్రవహించవలెను. అప్పుడతనిని దేవుడు తప్పక కరుణించునని అర్థం చేసుకొనుము. ప్రేమించే వారికన్న ఎక్కువగా అల్లాహ్ వారిని ప్రేమించును. పైగా అతడు తనను ప్రేమించు వారిపై శుభములను కురిపించును. దేవుడు వారితోనే ఉన్నాడనే భావనను కూడ వారికి కలుగజేస్తాడు. చివరికి వారి మాటలలో, వారి వస్త్రాలలో శుభములను కల్పిస్తుంటాడు. ప్రజలు వారి మాటల ద్వారా, వారి వస్త్రాల ద్వారా శుభములు పొందుతారు. ఎవరైతే దేవుని వారలగుదురో, దేవుడు కూడ వారి వాడగును అనే విషయానికి ముహమ్మదియ్యా సమాజంలో నేటి కూడ గట్టి ఆధారం గలదు.

### దేవున్ని పొందుటకు ప్రయత్నించు వారు ఎన్నడు వృధా కారు:

అల్లాహ్ తాలా తన వైపు వచ్చుటకు ప్రయత్నించువారి ప్రయత్నములను, సహసాలను ఎన్నడు వృధా చేయడు. రైతు తన పంటను తానే నాశనం చేసుకోవచ్చును, ఉద్యోగస్తుడు ఇంట్లో కూర్చోని తనకు తాను నష్టాన్ని కొని తెచ్చుకోవచ్చును, పరీక్షలు వ్రాసిన వారు ఉత్తీర్ణత సాధించలేక పోవచ్చును కాని అల్లాహ్ తాలా వైపు వచ్చుటకు ప్రయత్నించువారు ఎన్నడు వృధా కాలేరు. ఇందుకు అతని సత్య వాగ్దానం గలదు. అల్లజీన జాహదూ ఫీనా లనహ్‌దియన్న హుం సుబులనా (అన్‌కబూత్: 70)అనగా దైవ మార్గం కొరకు ప్రయత్నం చేయువారు చివరికి తప్పకుండా అతనిని పొందేదరు. ప్రాపంచిక పరీక్షల కోసం సిద్ధమయ్యే విద్యార్ధులు రాత్రిళ్ళను కూడ పగలుగా మార్చేస్తుంటారు. అట్టి విద్యార్థుల కష్టాన్ని, శ్రమను చూసి మనం ఒకూడ చలించి పోతుంటాము. అలాంటప్పుడు అమితమైన దయా, కరుణా స్వభావాన్ని కల్గిన ఆ అల్లాహ్ తాలా తన వైపు వచ్చుటకు ప్రయత్నించు వారిని వృధా చేయునా?. అలా ఎన్నడు చేయడు. అలా ఎన్నడు చేయడు. అల్లాహ్ తాలా ఎవరి కష్టాన్ని వృధా చేయడు. ఇన్నల్లాహ లా యుజీఉ అజ్‌రల్ ముహ్‌సినీన్ (తౌబహ్: 120)మరల ఇట్లు తెలిపెను. మన్ యఅమల్ మిస్‌ఖాల జర్రతిన్ ఖైరయరహు (జిల్‌జాల్ :8). (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 122-124, ప్రచురణ ఖాదియాన్ 2018).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**మీ నడవడికను చక్కదిద్దుకొనుము. కేవలం పేరుకే అహ్మదీయులనబడడం సరి కాదు.**
**తమలో ధార్మికతను పెంచుకొనుము, ధార్మిక పేరుతో గాకుండా సత్కార్యముల ఆచరణాలతోనే సాధ్యమవుతుంది.**

**మనం నమాజ్‌లను స్థిరపర్చుకునప్పుడే దేవుని ఆరాధన హక్కులను మనం చెల్లించిన వారమ గుదుము.**
**కావున ప్రతీ అహ్మదీయుడు తమ నమాజ్‌లను స్థిరపర్చుకొనుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలసిన అవసరం ఎంతైన గలదు.**

**ఒకవేళ మీరు నమాజ్‌ను స్థిరపర్చుకున్నచో మీ పిల్లల నమాజ్ కూడ స్థిరపడునట్లు చేసిన వారగుదురు.**
**ఫలితముగా మీ అన్ని రకాల శిక్షణా సమస్యలన్నియు వాటింతట అవియే పరిష్కార మగును.**

---

**21,22,23 జూన్, 2019వ తేదిలలో నిర్వహించబడిన 13వ ఇటలీ జల్సా సాలానను పురస్కరించుకొని సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రత్యేక సందేశము.**

---

**(20 సెప్టెంబర్ 2019 నాటి అల్ ఫజల్ ఇంటర్నేషనల్ వార పత్రిక సహకారంతో)**

بسم اللہ الرحمٰن الرحیم
نحمدہٗ ونصلی علی رسولہ الکریم وعلی عبدہ المسیح الموعود
خدا کے فضل اور رحم کے ساتھ
ھو النّاصر

ప్రియమైన ఇటలీ జమాఅత్ సభ్యులందరికి

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్ ఖాతహు.

ఇటలీ జమాఅత్ సభ్యులకు తమ జల్సా సాలానను జరుపుకొను భాగ్యము లభిస్తున్నది. అల్ హందులిల్లాహ్. అల్లాహ్ తాలా మీ ఈ జల్సాను అన్ని విధాలుగా శుభప్రదం చేయుగాకా!. మీ అందరికి ఈ ఆధ్యాత్మిక శుభముల నుండి పూర్తిగా ప్రయోజనం పొందు అదృష్టం లభించుగాకా! ఈ జల్సా ఒక ఆధ్యాత్మిక సమావేశమనే విషయాన్ని గుర్తుంచుకోండి. ఈ జల్సాలో పాల్గొనువారు దైవ ధ్యానంలో, అతనిని స్మరిస్తూ, స్తోత్రించుచు ఉండాలి. కొద్ది రోజుల క్రితమే మీకు రమజాన్ మాసంలో ఉపవాస దీక్షలను కొనసాగించు భాగ్యము, ప్రార్థనలు చేయు అదృష్టం లభించినది. ఈ సందర్భముగా నేను మీకు ఇచ్చునట్టి సందేశమేమనగా, రమజాన్ మాసంలో మీరు చేసిన ప్రార్థనల ప్రామాణికాన్ని, సత్కార్యములను మీ రాబోవు జీవితంలో క్రమబద్ధముగా కొనసాగించగలరు. మీ నడవడికను చక్కదిద్దుకొనుము. కేవలం పేరుకే అహ్మదీయులనబడడం సరి కాదు. తమలో ధార్మికతను పెంచుకొనుము, ధార్మిక పేరుతో గాకుండా సత్కార్యముల ఆచరణాలతోనే సాధ్యమవుతుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:

అల్లాహ్ తాలా " మమ్ము అవతరింపజేసిన ఉద్దేశమేమనగా, ధార్మిక మైదానం ఖాళిగా ఉన్నది. ధార్మికతను పెంపొందించుకోవాలి....... ఒకవేళ నీవు ధార్మికతను అవలంభించినచో ప్రపంచీకులందరు నిన్ను అనుసరించెదురు. అందుకే ధార్మికతను అలవర్చుకొనుము. మద్యపానం సేవించు వారు, మద్యం సేవించడంను తమ ధర్మములో గొప్పగా భావించే వారు ధార్మికతను ఏమాత్రం పట్టించుకోరు. అలాంటి వారు సద్గుణాలతో పోరాటం చేయుచున్నారు. కాని అల్లాహ్ తాలా మన జమాఅత్ సభ్యులకు దుర్గుణాలతో పోరాటం చేయు భాగ్యమును, ధార్మికత, పవిత్రతలో అభివృద్ధి చెందు అవకాశమును కల్పించి అదృష్టవంతులను చేయుగాకా!. ఇదే గొప్ప విజయము. దీనిని మించి మరే అంశము కూడ అధికముగా ప్రభావం చూపలేదు." ( మల్ఫూజాత్ సంపుటి 2, పుట 645, ఎడిషన్ 2003, ప్రచురణ ఖాదియాన్).

మరల నమాజ్. నమాజ్‌ను క్రమం తప్పకుండా సలుపవలెను. ఈ అంశమును గూర్చి పదే పదే శ్రద్ధను కల్పిస్తున్నాను. మనం నమాజ్‌లను స్థిరపర్చుకునప్పుడే దేవుని ఆరాధన హక్కులను మనం చెల్లించిన వారమ గుదుము. కావున ప్రతీ అహ్మదీయుడు తమ నమాజ్‌లను స్థిరపర్చుకొనుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలసిన అవసరం ఎంతైన గలదు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు:

"అంతర్గతముగా పాపములతో నిండియున్నవారు, దేవుని దైవత్వ అవగాహన, అతని సామీప్యముల నుండి దూరముగా ఉన్నవారు పవిత్రులగుటకు, దూరము నుండి సామీప్యంను పొందుటకు నమాజ్‌యే ఆధారం. దీని ద్వారా చెడలను దూరం చేసుకోవచ్చును. మరియు దీనిని స్థిరపర్చడం వలన పవిత్ర భావజాలములను అలవర్చుకోవచ్చును. నమాజ్ చెడులను దూరం చేస్తుందని తెలుపడంలోని ఆంతర్యం కూడ ఇదే. " (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 93, ఎడిషన్ 2003, ప్రచురణ ఖాదియాన్).

కావున స్వయముగా మీరందరు నమాజ్‌లను స్థిరపర్చుకొనుచు, మీ సంతానాన్ని కూడ నమాజ్‌లను స్థిరపర్చుకొనునట్లుగా సహకరించుము. స్వయముగా మీరు నమాజ్‌లపై స్థిరత్వమును ఏర్పర్చుకోనంత వరకు, తమ ఆచరణాత్మక ఆదర్శమును ప్రదర్శించనంత వరకు మీ పిల్లలు కూడ నమాజ్‌ను స్థిరపర్చుకోలేరు. ఒకవేళ మీరు నమాజ్‌ను స్థిరపర్చుకున్నచో మీ పిల్లల నమాజ్ కూడ స్థిరపడునట్లు చేసిన వారగుదురు. ఫలితముగా మీ అన్ని రకాల శిక్షణా సమస్యలన్నియు వాటింతట అవియే పరిష్కార మగును.

మనస్సును సంస్కరించుకోవడం ఒక క్రమబద్ధమైన జిహాద్ అనబడుతుంది. ఈ జిహాద్‌ను క్రమం తప్పకుండా కొనసాగిస్తూనే ఉండాలి. ఎల్లప్పుడు తమ స్థితిగతులను పరీక్షించుకోవాలి. అల్లాహ్ తాలా మీ అందరికి పవిత్రతను అలవర్చుకొను భాగ్యమును కల్పించుగాకా!, మీ అందరిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలా గారి దుఆలకు వారసులను చేయుగాకా!, మీరు ఎల్లప్పుడు తమ ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చువారుగా నిలుచుదురు గాకా! (ఆమీన్).

వస్సలాం,
మీ అభిమాన ఖలీఫా.
సంతకం (మిర్జా మస్రూర్ అహ్మద్) .
మసీహ్ మౌవూద్ గారి ఐదవ ఉత్తరాధికారి.

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఖురేష్ తెగలోని బనూ అబ్దుద్దార్ కుటుంబానికి చెందినవారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి ఉర్ఫ్ అబూ అబ్దుల్లాహ్ కాగా, మరి కొందరు వారి ఉర్ఫ్‌ను అబూ ముహమ్మద్ అని కూడ పేర్కొన్నారు. హజ్రత్ ముస్అబ్ రజి గారి తండ్రి పేరు ఉమైర్ బిన్ హాషిమ్ కాగా, తల్లి పేరు ఖన్నాస్ లేదా హన్నాస్ బిన్త్ మాలిక్ అని, మక్కాలోని గొప్ప సంపన్నులలో ఆమె ఒకరని చెప్పుకోవడం జరుగుతుంది.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి భార్య పేరు హమ్నా బిన్తె జహష్. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణి అయిన హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్ గారి చెల్లెలు. ఆ చెల్లెలు పేరు హమ్నా బిన్త్ జహష్. హమ్నా బిన్త్ హజష్ గారికి జైనబ్ అను ఒక కుమార్తె జన్మించినది.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ప్రఖ్యాత గాంచిన అనుచరులలో ఒకరు. ప్రారంభములోనే ఇస్లాంను స్వీకరించిన ప్రారంభీకులలో వీరొకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ప్రచారం చేయుచున్న సమయంలో వీరు రజి ఇస్లాంను స్వీకరించారు. కాని వారి తల్లి మరియు వారి జాతి వారి వ్యతిరేకత భయంతో ఆ విషయాన్ని దాచిపెట్టారు.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కు రెండు ప్రస్థానాలు చేయు భాగ్యము లభించినది. మొదట వారు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయగా, రెండవ సారి మదీనా వైపు ప్రస్థానం చేశారు.

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి శరీరంపై చర్మముతో అతుకులు వేసిన ఒక దుప్పటి గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్థితిని చూసి గతంలో వారు గడిపిన విలాస వంతమైన జీవితాన్ని గుర్తుచేసుకోని రోధించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " మీలో ఒకరు ఒక జత దుస్తువులను ఉదయం వేళ, మరొక జత దుస్తువులను సాయంత్రం వేళ ధరించు కాలంలో మీ పరిస్థితి ఎలా ఉండును?" అని శుభ వార్తనిచ్చిరి.

హజ్రత్ ముస్అబ్ రజి గారు మొదటి ముబల్లిఘ్. హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు అన్హు హజ్రత్ అస్అద్ బిన్ జురార రజిను వెంట పెట్టుకొని అన్సార్‌లకు చెందిన అనేక వీధులలో ప్రచారం కొరకు తిరిగేవారు. హజ్రత్ ముస్అబ్ రజి గారి ప్రచారం వలన అనేక మంది అన్సార్‌లు ఇస్లాంను స్వీకరించారు. వారిలో గొప్ప గొప్ప అనుచరులు కూడ గలరు. ఉదా॥ హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజి, హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి, హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజి, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి వంటి వారు గలరు.

నేను ఈ రోజు రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించదలిచాను.చదివించాల్సిన రెండు అంత్యక్రియ ప్రార్ధనలలో మొదటిది గౌ॥ మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారిది. వీరి తండ్రి పేరు గౌ॥ మలిక్ ముజఫ్ఫర్ అహ్మద్. వీరు 22 ఫిబ్రవరి తేదీన 84 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు కొంత కాలము నుండి కాలేయ వ్యాధితో బాధ పడుచుండెను. గత పది రోజుల నుండి తాహిర్ హార్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత వీరు తమ నిజమైన సృష్టికర్త వద్దకు చేరుకొనిరి.

రెండవ అంత్యక్రియ ప్రార్ధన గౌ॥ ప్రొఫెసర్ మునవ్వర్ షమీమ్ ఖాలిద్ తండ్రి షేఖ్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారిది. వీరు 16 ఫిబ్రవరి 2020వ తేదీన రబ్వాలో సుమారు 81 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 28 ఫిబ్రవరి 2020 ( 28 తబ్లీఘ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

నేడు నేను ప్రస్తావించుచున్న అనుచరుని పేరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ఖురేష్ తెగలోని బనూ అబ్దుద్దార్ కుటుంబానికి చెందినవారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి ఉర్ఫ్ అబూ అబ్దుల్లాహ్ కాగా, మరి కొందరు వారి ఉర్ఫ్‌ను అబూ ముహమ్మద్ అని కూడ పేర్కొన్నారు. హజ్రత్ ముస్అబ్ రజి గారి తండ్రి పేరు ఉమైర్ బిన్ హాషిమ్ కాగా, తల్లి పేరు ఖన్నాస్ లేదా హన్నాస్ బిన్త్ మాలిక్ అని, మక్కాలోని గొప్ప సంపన్నులలో ఆమె ఒకరని చెప్పుకోవడం జరుగుతుంది. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి తల్లిదండ్రులు వారి పట్ల చాలా ప్రేమాభిమానాలు చూపించేవారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి తల్లి వారిని చాలా ఉన్నతముగా, సంపన్నుడిగా పెంచి పోషించారు. వారికి వారు ఖరీదైన దుస్తులు, విలువైన వస్త్రాలను కొనిచ్చేవారు. మరియు హజ్రత్ ముస్అబ్ రజి మక్కాలోని అత్యంత ఖరీదైన సువాసనను వాడేవారు. హజర్ మౌత్ ప్రాంతములో తయారు చేయబడిన హజరమి బూట్లను తొడిగేవారు. అవి సంపన్నుల కోసం ప్రత్యేకంగా తయారు చేయబడేవి. వాటిని వీరు తొడిగేవారు. అక్కడి నుండి వీరు తెప్పించుకునే వారు. హజర్ మౌత్ అదన్ నుండి తూర్పు వైపు గల సముద్రపు సమీపంలో ఉన్నటువంటి ఒక విశాల ప్రదేశము. మొత్తానికి విలువైన దుస్తువులను, ఖరీదైన సువాసనను మరియు అత్తరును బయటి ప్రాంతాల నుండి తెప్పించుకునేవారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారి భార్య పేరు హమ్నా బిన్తె జహష్. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణి అయిన హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్ గారి చెల్లెలు. ఆ చెల్లెలు పేరు హమ్నా బిన్త్ జహష్. హమ్నా బిన్త్ హజష్ గారికి జైనబ్ అను ఒక కుమార్తె జన్మించినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గుర్తుచేసుకున్నప్పుడు నేను ముస్అబ్‌ను మించిన అందగాన్ని, సౌందర్యవంతుడిని, విలాసవంతమైన జీవితాన్ని గడిపిన వారిని మరేవరిని కూడ చూడలేదని అనేవారు. (అతబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 85-86, ముస్అబ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 5, పుట 175, ముస్ అబ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)(సీరతుస్సహాబ షా మొయినోద్దీన్ అహ్మద్ నద్వీ సంపుటి 2, ముహాజిరీన్ భాగం 1, పుట 270,275, దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి, 2004) ( ఉసదుల్ ఘాబా ఫిమఅరుఫతుస్సహాబ సంపుటి 7, పుట 71, హమ్నా బిన్త్ హజష్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 157,

ప్రచురణ దారుల్ అహయా అత్తరాసుల్ అరబి బెహ్రూత్).

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ప్రఖ్యాత గాంచిన అనుచరులలో ఒకరు. ప్రారంభములోనే ఇస్లాంను స్వీకరించిన ప్రారంభీకులలో వీరొకరు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ప్రచారం చేయుచున్న సమయంలో వీరు రజి ఇస్లాంను స్వీకరించారు. కాని వారి తల్లి మరియు వారి జాతి వారి వ్యతిరేకత భయంతో ఆ విషయాన్ని దాచిపెట్టారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి రహస్యముగా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకునేవారు. ఒకసారి ఉస్మాన్ బిన్ తల్హా రజి వారిని నమాజ్ చేయుచుండగా చూసి, వారి కుటుంబ సభ్యులకు, తల్లికి ఈ విషయమును తెలియజేసెను. అనంతరం తల్లిదండ్రులు వారిని బంధించారు. వారు చాలా కాలం వరకు ఇంట్లోనే బంధించబడి ఉన్నారు. కాని ఏదో ఒక విధముగా ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసి వెళ్ళిపోయారు. అనగా వారికి అవకాశం దొరకగానే తప్పించుకొని ప్రస్థానం చేసినారు. కొన్ని రోజుల తరువాత కొందరు ముహాజిర్లు ఎబిసీనియా నుండి మక్కాకు తిరిగి వచ్చారు. అలా వచ్చిన వారిలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కూడ ఉన్నారు. వారి రజి తల్లి వారి దీన స్థితిని చూసి బాధపడి ఆ తరువాత నుండి వారిని వ్యతిరేకించడం మానుకున్నారు. వారిని వారి ఇష్టపూర్తిగానే విడిచి పెట్టారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కు రెండు ప్రస్థానాలు చేయు భాగ్యము లభించినది. మొదట వారు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయగా, రెండవ సారి మదీనా వైపు ప్రస్థానం చేశారు. (అత్తబ్బాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 86, ముస్ అబ్ బిన్ ఉమైర్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ సంపుటి 5, పుట 175, ముస్ అబ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ను విలాసవంతముగా జీవించునప్పుడు మరియు ఇస్లాం స్వీకరించిన తరువాత జీవించునప్పుడు వారి జీవన విధానాన్ని చూశాను. ఇస్లాం కొరకు వారు ఎన్నో బాధలను అనుభవించారు. ఆ బాధల వలన పాము కూసం వదిలినట్లుగా వారి శరీరం నుండి చర్మం రాలిపోయేది. ఆ తరువాత ఆ చోట ఒక క్రొత్త చర్మము వచ్చేది. (అస్సీరతున్నబవియ్యతులి ఇబ్నే ఇస్హాఖ్ పుట 230, మన్ హాజ్‌బి ఫిల్లాహి బి మక్కత మినల్ మోమినీన్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004).

త్యాగస్ఫూర్తిని నిలుపు ఉదాహారణల ప్రామాణికమును చూసినచో ఒళ్ళు జలదరించును.

ఒకరోజు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కూర్చొని ఉండగా, ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చిరి. ఆసమయంలో హజ్రత్ ముస్అబ్ రజి వేసుకున్న దుస్తులకు చర్మముతో అతుకులు వేసి యుండెను. ఆ విలువైన దుస్తువుల కాలం ఎక్కడా? మరియు ముసల్మానుడైన తరువాత అతుకులు వేసిన చొక్కాలు వేసుకొను స్థితి ఎక్కడా?. అనుచరులు హజ్రత్ ముస్అబ్ రజిను చూసి తలలు దించుకున్నారు. ఎందుకనగా వారు కూడ వీరికి ఎలాంటి సహాయం చేయు స్థితిలో లేకుండిరి. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి అస్సలాము తెలుపగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధాన మిచ్చారు. ఆపై వారిని గూర్చి ఎంతో గొప్పగా తెలియజేశారు. ఆ తరువాత ఇలా ప్రసంగించారు. అల్ హందులిల్లాహ్. ప్రపంచీకులకు వారి ప్రపంచం వారికి లభించుగాకా!. నేను మక్కా నగరమంతట ముస్అబ్ రజిను మించిన సంపన్నులను, ఉన్నతులను ఆ కాలంలో ఎవరిని చూడలేదు. వీరి తల్లి దండ్రుల కు వీరు అతి గారాబమైన సంతానం. కాని దేవుని మరియు అతని ప్రవక్త అభిమానం నేడు అతనిని ఈ స్థితికి తీసుకవచ్చింది. వీరు వాటన్నింటిని దేవుని మరియు దేవుని ప్రీతి కొరకు వదులుకున్నారు. (అత్తాబ్బాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 86, ముస్అబ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990)

హజ్రత్ అలీ రజి ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను, వారి స్థితిని చూసి వారు రజి గతంలో గడిపినటు వంటి వారి విలాస వంతమైన జీవితాన్ని, సుఖసౌకర్యాలను గుర్తు చేసుకొని రోధించిరి. అనగా వారు ఇస్లాంను స్వీకరించక ముందునాటి కాలం, దానిని వారు ఏ విధముగా త్యాగం చేశారనే విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు గుర్తుకు వచ్చింది.

హజ్రత్ అలీ ఇలా ఉల్లేఖించారు. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి మస్జిద్‌లో కూర్చొని ఉన్నాము. అంతలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి వచ్చారు. వారి శరీరంపై చర్మముతో అతుకులు వేసిన ఒక దుప్పటి గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి స్థితిని చూసి గతంలో వారు గడిపిన విలాస వంతమైన జీవితాన్ని గుర్తుచేసుకొని రోధించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం " మీలో ఒకరు ఒక జత దుస్తువులను ఉదయం వేళ, మరొక జత దుస్తువులను సాయంత్రం వేళ ధరించు కాలంలో మీ పరిస్థితి ఎలా ఉండును?" అని శుభ వార్తనిచ్చిరి. అనగా ఉదయం వేళ ఒక జత దుస్తువులను సాయంత్రం వేళ మరొక జత దుస్తువులను ధరించు నంతటి సంపన్న కాలం వచ్చునని అర్థం. మరల వారిట్లు శుభవార్తనిచ్చిరి. వారి ముందు ఒక పళ్ళెములో ఒక రకమైన భోజనమును, మరొక పళ్ళెములో మరొక రకమైన భోజనమును వడ్డించెదరు. అనగా ఆ కాలంలో భోజనం కూడ రకరకాలుగా వడ్డించబడును. అనగా నేడు ఏ విధముగానైతే రకరకాల వంటకాలు చేయబడుచున్నవో అదే విధముగా అని అర్థం. కాబాపై ఏ విధముగా దుప్పటి కప్పబడునో అదే విధముగా మీరు కూడ మీ గృహాలపై దుప్పటి కప్పుకొందురు. చాలా విలువైన పరదాలను వాడుకుంటారు. పూర్తిగా నేటి కాలపు దృశ్యాలు. లేదా తరువాత కాలంలో ముసల్మానులకు లభించినటు వంటి విలాసవంతమైన జీవితాన్ని గూర్చి తెలుపడం జరిగింది. అప్పుడు అనుచరులు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కాలంలో మేము నేటి కన్న బాగుగా ఉంటామా?. ఆరాధనల కొరకు చాలా సమయం లభించునా?, సంపన్నత లభించునా?. అలాంటి సంపన్నమైన పరిస్థితులు ఏర్పడినచో ప్రార్థనల కోసం ఎక్కువ సమయం లభించును కదా! ఎక్కువ సమయం కష్టపడవలసిన అవసరము ఉండదా? అని ప్రశ్నించిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలం అలా కాదు. రాబోవు రోజుల కన్న ఈ రోజులే మంచివి. (సునన్ తిర్మిజి, అబువాబు సిఫతు ఖియామతు హదీస్ 2476) మీ స్థితులు, మీ ఆరాధన ప్రామాణికాలు రాబోవు కాలము ముసల్మానుల కంటే ఎంతో గొప్పవిగా ఉండునని తెలిపిరి.

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఎబిసీనియా ప్రస్థానంను గూర్చి ఈ విధముగా వ్రాసారు. ఇందులోని అంశాలను నేను గతంలో కూడ ఇతర అనుచరుల ప్రస్తావనలో సంక్షిప్తముగా ప్రస్తావించాను. ఇక్కడ కూడ ప్రస్తావించెదను. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం నబ్వీ ఐదవ సం॥ రజబ్ మాసంలో 11 మంది పురుషులు, నలుగురు మహిళలతో కూడిన ఒక బృందం ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసింది. వారిలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు అన్హు కూడ యుండిరి. మరల వారిట్లు వ్రాసిరి. ఇక్కడొక విచిత్రమేమనగా, మొదట ప్రస్థానం చేసిన వారిలో అధికులు ఖురైష్‌కు చెందిన ప్రముఖ తెగలవారు కావడం విశేషం. సామాన్యులు తక్కువ సంఖ్యలో ఉన్నారు. దీని ద్వారా మనకు రెండు విషయాలు స్పష్టముగా తెలుస్తున్నాయి. ఒకటి శక్తివంతమైన తెగలకు చెందినవారు కూడ ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి సురక్షితముగా లేకుండిరి. రెండవ విషయమేమనగా, బలహీన ముసల్మానులు ఉదా॥ బానిసలు వంటివారు ఆ కాలంలో చాలా దయనీయ పరిస్థితిలో, నిస్సహాయ స్థితిలో ఉండేవారు. వారికి ప్రస్థానం చేయు స్థోమత కూడ ఉండేది కాదు. మొత్తానికి మక్కాకు చెందిన ఖురైష్‌లకు వారి ప్రస్థాన విషయం తెలియగానే వీరు ఎలా తప్పించు కోగలిగారని ఖురైష్‌లు చాలా కోపోద్రిక్తులైనారు. అందువలన వారు ఆ ముహాజిర్లను వెంబడించారు. కాని ఖురైష్‌ల మనుషులు సముద్రపు తీరం చేరుకునేలోపు సముద్రపు ఓడ అక్కడి నుండి బయలు దేరింది. ఫలితముగా ఖురైష్‌ల మనుషులు నిరాశ, నిస్పృహలతో తిరిగి వచ్చారు. ఎబిసీనియాకు చేరుకున్న ముసల్మానులకు ఎంతో శాంతియుత, సౌకర్యవంతమైన జీవితం

లభించింది. అల్లాహ్ దయ వలన ఖురైష్‌ల దౌర్జన్యముల నుండి వారికి మోక్షం లభించినది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 146-147, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ)

మొదటి బైఅతే అక్బా సందర్భములో మదీనా నుండి వచ్చిన 12 మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిలో బైఅత్ చేశారు. వారు మదీనాకు తిరిగి వెళ్ళుచుండగా నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను వారికి ఖుర్ఆన్ పఠనమును, ఇస్లామీయ బోధనలను నేర్పించుటకు వారితో పంపించారు. మదీనాలో వీరు ఖారి మరియు ముఖ్రి ఉపాధ్యాయుడు అనే పేరుతో పిలువబడేవారు. (ఉసదుల్ ఘాబా, ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 5, పుట 175-176, ముస్ అబ్ బిన్ ఉమైర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 4, పుట 37, ముస్అబ్ బిన్ ఉమైర్ ప్రచరుణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2010).(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్ పుట 199, బాబ్ ఇర్సాలుర్రసూల్ (స) ముస్అబ్ బిన్ ఉమైర్ మఅ వఫదుల్ అక్బత్ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)

ముఖ్రి అనగా ఉపాధ్యాయుడు అని అర్థం. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన అన్సార్‌లు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఖుర్ఆన్ పఠనము నేర్పించుటకై మాతో పాటు ఒక వ్యక్తిని పంపగలరని కోరుకున్నారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను వారితో పాటు పంపించారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 1, పుట 171, బాబ్ జికరుల్ అక్బతుల్ ఊలా, అల్ అస్న అష్రా, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మదీనాలో హజ్రత్ ముస్అబ్ రజి గారు హజ్రత్ అస్అద్ బిన్ జరార గారి గృహములో బస చేశారు. అక్కడ వారు నమాజ్ చదువించుటకు ఇమాంగా బాధ్యతలు చేపట్టారు. (సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 199, బాబ్ ఇర్సాలుర్రసూల్ (స) ముస్అబ్ బిన్ ఉమైర్ మఅ వఫదుల్ అఖ్బతు, దార్ ఇబ్నే హజమ్, బెహ్‌రూత్ 2009)

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి చాలా రోజుల వరకు హజ్రత్ అస్అద్ బిన్ జరార గృహములలోనే ఉన్నారు. కాని తరువాత హజ్రత్ సఅద్ బిన్ మఅజ్ రజి గారి ఇంటికి మకాం మార్చారు. (సీరతుస్సహాబ, షా మొయినొద్దీన్ అహ్మద్ నద్వి సంపుటి 2, ముహాజిరీన్ భాగం 1, పుట 272, దారుల్ ఇషాఅత్ ఉర్దు బాజార్ కరాచి, 2004).

హజ్రత్ బరాఅ బిన్ ఆజిబ్ రజి ఇలా ఉల్లేఖించిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి ముహాజిర్ అనుచరులలో ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మరియు ఇబ్నే ఉమ్మే మక్తూమ్ రజి గార్లు అందరి కన్న ముందుగా మదీనాకు వచ్చారు. మదీనాకు చేరుకున్న తరువాత ఆ ఇరువురు అనుచరులు మాకు ఖుర్ఆన్ మజీద్ పఠనమును నేర్పించడం ప్రారంభించారు. ఆ తరువాత అమ్మార్ రజియల్లాహు అన్హు, బిలాల్ రజియల్లాహు అన్హు, సఅద్ రజియల్లాహు అన్హు, హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్హు కూడ అనుచరులను తీసుకొని వచ్చారు. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చారు. మరల ఇట్లనిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చినప్పుడు కల్గినంత ఆనందం మదీనా వాసులకు గతంలో ఏనాడు కల్గినట్లు నేను చూడలేదు. బాలలు, బాలికలు కూడ హుజూర్ (స)ను మీరు అల్లాహ్ ప్రవక్త కావున మీరు మా ఇంటికే రండి అని ఆహ్వానించసాగిరి. (సహి బుఖారి కితాబ్ తఫ్సీరుల్ ఖుర్ఆన్, బాబ్ సురహ్ ఆలా, హదీస్ 4941).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గూర్చి మరల ఇలా పేర్కొన్నారు.

దారే అర్కమ్‌లో విశ్వసించిన వారు కూడ ప్రారంభ ముసల్మానులలో పరిగణించబడేవారు. వారిలో ప్రముఖముగా చెప్పుకోదగినవారు ఇలా గలరు. మొదట ముస్అబ్ బిన్ ఉమైర్ రజియల్లాహు తాలా అన్హు, వీరు బనూ అబ్దుద్దార్ తెగకు చెందినవారు. ఎంతో చూడచక్కగా, అందముగా ఉండేవారు. వారి కుటుంబములో వీరే చాలా ప్రియమైన వారిగా భావించబడేవారు. పైగా ప్రస్థానం కంటే ముందు మదీనాకు ఒక ఇస్లామీయ ముబల్లిఘ్‌గా పంపబడిన మహాత్ములు వీరు. వీరి ద్వారానే మదీనాలో ఇస్లాం వ్యాపించింది. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 129, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ)

మరొక చరిత్ర పుస్తకములో ఈ విధముగా గలదు. ప్రస్థానం చేయుటకు ముందు మదీనాలో మొదటి సారి జుమా నమాజ్ చదివించిన వారు కూడ హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి గారే అని యున్నది. హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు తాలా అన్హు రెండవ బైఅత్ అక్బాకు ముందు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని మదీనాలో జుమా నమాజ్ చదువించుటకు అనుమతిని కోరగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతినిచ్చారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి మదీనాలో హజ్రత్ సఅద్ బిన్ ఖైసమా రజి గృహములో మొదటి జుమా నమాజ్‌ను చదువించారు. ఆ జుమాలో మదీనాకు చెందిన 12 మంది పాల్గొన్నారు. ఆ సమయంను పురస్కరించుకొని వారు ఒక మేకను కూడ కోసారు. హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి జుమా నమాజ్ చదువించిన వారిలో మొదటి ముస్లిం వ్యక్తులు. కాని మరొక కథనములో హజ్రత్ అబూ ఉమామ అస్అద్ బిన్ జురార రజి మదీనాలో మొదటి జుమా చదువించారని గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 87-88, ముస్అబ్ బిన్ ఉమైర్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 1, పుట 171, బాబ్‌జికర్ అక్బతు ఊలా, అల్ ఇస్నా అష్ర, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

మొత్తానికి హజ్రత్ ముస్అబ్ రజి గారు మొదటి ముబల్లిఘ్. హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు అన్హు హజ్రత్ అస్అద్ బిన్ జురార రజిను వెంట పెట్టుకొని అన్సార్‌లకు చెందిన అనేక వీధులలో ప్రచారం కొరకు తిరిగేవారు. హజ్రత్ ముస్అబ్ రజి గారి ప్రచారం వలన అనేక మంది అన్సార్‌లు ఇస్లాంను స్వీకరించారు. వారిలో గొప్ప గొప్ప అనుచరులు కూడ గలరు. ఉదా॥ హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ రజి, హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ రజి, హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమా రజి, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి వంటి వారు గలరు.

(సీరతున్నబవియ్యత్ లి ఇబ్నే హష్షామ్, పుట 200, బాబ్ అవ్వల్ జుమతు అఖీమతు బిల్ మదీనతు, దార్ ఇబ్నే హజమ్, బెహ్‌రూత్ 2009) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 321, 326, 338, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ముస్అబ్ రజి గారి ప్రచార ప్రయత్నాలను, విధాలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా తెల్పినారు.

"మక్కా నుండి తిరుగు ప్రయాణం ప్రారంభించుటకు ముందు ఆ 12 మంది నూతన ముసల్మానులు తమకు ఇస్లాం బోధనలను నేర్పించుటకు మరియు తమరి అన్యారాధన సోదరులకు ఇస్లాంను గూర్చి ప్రచారం చేయుటకు ఒక ముస్లిం బోధకుడి అవసరం ఉన్నదని విన్నవించుకొనిరి. అందుకు హుజూర్

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుద్దార్ తెగకు చెందిన ఒక స్వచ్ఛమైన నవయువకుడు ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను వారి వెంట పంపినారు. ఇస్లామీయ ప్రచారకులు ఆ కాలంలో ఖారి లేదా ముఖ్రి అని పిలువబడేవారు. ఎందుకనగా వారు ఎక్కువగా ఖుర్ఆన్ షరీఫ్‌ను వినిపించేవారు. ఇదే ఇస్లాం ప్రచారంనకు అత్యుత్తమ విధానం. కావున ముస్అబ్ రజి కూడా మదీనాలో ముఖ్రి పేరుతో పిలువబడేవారు. ముస్అబ్ రజియల్లాహు తాలా అన్హు మదీనా చేరుకొని మదీనాలో అందరి కంటే ముందుగా ఇస్లాంను స్వీకరించిన అస్అద్ బిన్ జురార గృహములో బస చేసిరి. పైగా వారు ఎంతో స్వచ్ఛత, ప్రభావశీలురు. కావున వారి గృహమునే తమ ప్రచార కేంద్రముగా ఏర్పర్చు కున్నారు. ఆపై తమ బాధ్యతలను నెరవేర్చుటలో ఎల్లప్పుడు ప్రయత్నిస్తూనే ఉండేవారు. మదీనాలో ముసల్మానులకు సామూహికముగా జీవించు భాగ్యము అందుబాటులో ఉండెను. పైగా ప్రశాంతమైన వాతవరణం. ఈ కారణం చేతనే అస్అద్ బిన్ జురార రజి సూచన మేరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్అబ్ బిన్ ఉమైర్ రజికు జుమా నమాజ్ సల్పుటకు అనుమతి నిచ్చిరి. ఆ విధముగా ముసల్మానుల ఉమ్మడి జీవనం ప్రారంభమైనది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన మదీనాలోని ప్రతి ఇంట్లో ఇస్లాంను గూర్చి చర్చించుకోవడం ప్రారంభించారు. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన వారు చాలా త్వరగా ఇస్లాంను స్వీకరించడం ప్రారంభించారు. కొన్ని సందర్భాలలో ఒక తెగ వారందరు ఒకే రోజు ఇస్లాంను స్వీకరించిన రోజులు కూడ గలవు. ఈ క్రమంలోనే బనూ అబ్దుల్ అష్అల్ తెగవారు కూడ అదే విధముగా ఒకే రోజున అందరు ఇస్లాంను స్వీకరించారు. ఈ తెగవారు అన్సార్‌లకు చెందిన ఒక ప్రముఖ తెగైన ఔస్ భాగస్వాములు. ఆ తెగవారి నాయకుడి పేరు సఅద్ బిన్ ముఅజ్. వీరు కేవలం అబ్దుల్ అష్అల్ తెగకు ముఖ్య నాయకులుగా కాకుండా ఔస్ తెగ మొత్తానికి కూడ నాయకత్వం వహించేవారు. మదీనాలో ఇస్లాంను గూర్చి చర్చించుకోవడం ప్రారంభంకాగానే సఅద్ బిన్ ముఅజ్‌కు చాలా బాధ కల్గింది. అందువలన వారు ఇస్లాంను వ్యాపించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఇస్లాం స్వీకరించుటకు ముందు సఅద్ బిన్ ముఅజ్ ఇస్లాంను చాలా వ్యతిరేకించేవారు. కాని అస్అద్ బిన్ జురార రజి తో వీరికి చాలా సన్నిహిత సంబంధాలుండేవి. అనగా ఒకరు మరొకరికి పిన్నామ్మల కుమారులు. పైగా అస్అద్ ఇస్లాంను స్వీకరించారు. అందుకే సఅద్ బిన్ ముఅజ్ ఎలాంటి అశాంతియుత వాతవారణం నెలకొనకూడదని భావించి స్వయముగా దూరముండేవారు. అందుకోసం వారు తమ మరో సన్నిహితుడైన ఉసైద్ బిన్ అల్ హుజైర్‌తో అస్అద్ బిన్ జురారతో నేను కొద్దిగా దూరంగా ఉంటున్నాను. ఎందుకనగా అతడు ఇస్లాంను స్వీకరించాడు. పైగా అతడు ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నాడు. కావున నీవు వెళ్ళి ముస్అబ్‌ను అడ్డుకొనుము. మా మధ్యలో ఈ నూతన ధర్మాన్ని ప్రచారం చేయకుము అని నీవు అస్అద్ బిన్ జురారను కాకుండా ముస్అబ్‌ను అడ్డుకొనుము అని సలహా ఇచ్చెను. ఆపై ఈ విధానము మంచిది కాదని అస్అద్ బిన్ జురారకు కూడ నచ్చజెప్పుము అని తెలిపెను. ఉసైద్ అబ్దుల్ అష్అల్ తెగలోని నాయకులలో ఒక ప్రత్యేకత గల నాయకులు. వారి తండ్రి గారు బుఅస్ యుద్ధంలో ఔస్ తెగ మొత్తానికి నాయకత్వం వ్యవహరించారు. మరియు సఅద్ బిన్ ముఅజ్ తరువాత ఉసైద్ బిన్ అల్ హుజైర్‌కు కూడ తమ తెగలో చాలా గౌరవం ఉండేది. కావున సఅద్ సూచించినందున వారు ముస్అబ్ బిన్ ఉమైర్ మరియు అస్అద్ బిన్ జురార వద్దకు వెళ్ళిరి. ఆపై ఆగ్రహంతో ముస్అబ్‌నుద్దేశించి ఇట్లనిరి. నీవు మా వారిని ఎందుకు మార్గభ్రష్టులను చేయుచున్నావు. ఆ పనిని వదిలివేయుము. లేనిచో బాగుండదు అని హెచ్చరించిరి. అందుకు ముస్అబ్ సమాధానం ఇచ్చుటకు ముందే అస్అద్ నెమ్మదిగా ముస్అబ్‌కు "వీరు తమ తెగలో ఒక గొప్ప ప్రభావవంతులైన నాయకులు. వీరితో చాలా ప్రేమగా, ఆప్యాయతతో సంభాషించుము" అని సలహానిచ్చిరి. కావున ముస్అబ్ ఎంతో మర్యాదగా, ప్రేమతో ఉసైద్‌తో ఇట్లనిరి. మీరు కోపగించుకోకండి. మాపై దయ చూపుతూ కొద్ది సమయం మా వద్ద కూర్చొండి. శాంతిమైయమైన మనస్సుతో మా మాటను వినండి. ఆ తరువాత మీ అభిప్రాయమును తెలుపండి అని సమాధాన మిచ్చిరి. ఉసైద్ ఈ సలహాను సరైనదిగా భావించి అక్కడే కూర్చున్నారు. వీరు స్వచ్ఛమైన మనస్థత్వం గలవారు. ముస్అబ్ వీరికి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను చదివి వినిపించెను, ఆ తరువాత ఎంతో ప్రేమగా ఇస్లాం బోధనలను వారికి తెలియ పర్చిరి. ఉసైద్ పైన ఆ బోధనలు ఎంతటి ప్రభావాన్ని చూపాయనగా, వారు వెంటనే అక్కడే ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత నా వెనుక మా తెగలో మరొక ప్రభావశీలుడైన నాయకుడు గలడు. ఒకవేళ అతడు విశ్వసించినచో మా తెగవారందరు ఇస్లాంను స్వీకరించెదరని తమ అభిప్రాయమును వ్యక్త పరిచెను. మీరు ఇక్కడే ఉండండి, నేను వెళ్ళి వారిని ఇక్కడి పంపిస్తాను అని చెప్పి ఉసైద్ అక్కడి నుండి లేచివెళ్ళి పోయారు. ఏదో ఒక కారణంను చెప్పి సఅద్ బిన్ ముఅజ్‌ను ముస్అబ్ బిన్ ఉమైర్ మరియు అస్అద్ బిన్ జురార వద్దకు పంపించారు. సఅద్ బిన్ ముఅజ్ వచ్చిరి. ఎంతో ఆగ్రహంతో అస్అద్ బిన్ జురారతో చూడు అస్అద్ నీవు నీ సాన్నిహిత్యం వలన అక్రమ లాభమును పొందుటకు ప్రయత్నిస్తున్నావు. ఈ పద్ధతి ఏమి అంత బాగాలేదు. బంధుత్వం వలన నేను మౌనంగా ఉన్నాను. అందుకని నీవు అక్రమముగా లాభం పొందుటకు ప్రయత్నించకుము అని హెచ్చరించెను. అందుకు ముస్అబ్ అదే విధముగా మొదట్లో వారిని శాంతింప జేసినట్లుగా ప్రేమతో, ఆప్యాయతతో వీరిని కూడ శాంతింప జేశారు. మీరు కొద్ది సమయం మాతో కూర్చొండి. ముందు నా మాటలు విన్నండి. ఆ తరువాత వాటిలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో వాటిని రద్దు చేసుకుందాము అని తెల్పిరి. అందుకు సఅద్ కూడ ఈ సలహా ఆమోదయోగ్యమైనదే కదా అని తమ బర్చికి ఆనుకోని కూర్చుండి పోయిరి. ముస్అబ్ అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను చదివి వినిపించెను. ఆ తరువాత మనస్సు రంజింప జేయునట్లుగా ఇస్లాం బోధనలను విడమర్చి చెప్పిరి. కొద్ది సమయంలోనే వీరు కూడ ప్రభావితులైనారు. అనగా సఅద్ బిన్ మఊఅజ్ వారి బోధనలను విని ప్రభావితులైనారు. అలా సఅద్ కూడ సాంప్రదాయ బద్ధముగా స్నానం చేసి కలిమా షహాదత్ చదువెను. ఆ తరువాత సఅద్ బిన్ ముఅజ్ మరియు ఉసయ్యద్ బిన్ అల్ హుజైర్ ఇరువురు కలసి తమ తెగవారి వద్దకు వెళ్ళారు. అక్కడ సఅద్ వారితో ప్రత్యేకముగా అరబి పదాలలో ఓ బని అబ్దుల్ అష్అల్ తెగవారలారా! మీరు నన్ను ఏ విధముగా చూస్తున్నారు? అని ప్రశ్నించెను. అందుకు అందరు ముక్త కంఠముతో మీరు మా నాయకులు, నాయకుల కుమారులు, మీ మాటపై మాకు పూర్తి నమ్మకం గలదని సమాధాన మిచ్చారు. అప్పుడు వారు అలా అయినచో మీరు అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించనంత వరకు మీకు నాకు ఎలాంటి సంబంధము ఉండదు అని తెల్పి, ఆ తరువాత వారికి ఇస్లాం బోధనలను గూర్చి వివరించారు. ఫలితముగా ఆ రోజు సాయంత్రము కాక ముందే ఆయా తెగల వారందరు ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత సఅద్ రజియల్లాహు అన్హు మరియు ఉసయ్యద్ రజిలు కలసి స్వయముగా తమ హస్తాలతో తమ జాతి విగ్రహాలను తీసి పడేసినారు.

ఆ రోజు ఇస్లాంను స్వీకరించిన సఅద్ బిన్ ముఆజ్ రజియల్లాహు అన్హు మరియు ఉసయ్యద్ బిన్ అల్ హుజైర్ రజిలు ప్రముఖులైన

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

అనుచరులలో పరిగణించబడేవారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా వ్రాసారు. నిశ్చయముగా అన్సార్‌లలో వీరికి చాలా గొప్ప స్థానముండెను. వీరు గొప్పస్థాయి గలవారిని తెల్పుటలో ఎలాంటి సందేహం లేదు. ప్రత్యేకించి మక్కా నుండి వచ్చిన ముహాజిర్ అనుచరులలో హజ్రత్ అబూబకర్ రజికు ఉన్నటు వంటి స్థాయి, మదీనాలోని అన్సార్ అనుచరులలో సఅద్ బిన్ ముఆజ్ రజికు ఉండేది. ఈ నవయువకుడు ఎంతో స్వచ్ఛమైన, ఎంతో విధేయతగల, ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ప్రాణాలను కూడ అర్పించునట్టి అభిమానం ఉండేది. ఒక విధముగా వారు తమ తెగవారిలో ముఖ్య నాయకుడు, చాలా వివేకవంతుడు. అందుకే వారికి అతి ప్రముఖులైన ముస్లిం అనుచరులకు దక్కిన స్థాయి వారికి అతి త్వరలోనే దక్కినది. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇలా వ్రాసారు: వారి యవ్వనపు మరణంపై సఅద్ మరణంపై కరుణామయుడి సింహాసనమే కదిలింది అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారు. ఇది వారి రజి సత్య నిదర్శనానికి ఒక ఆధారం. మొత్తానికి చాలా వేగంగా ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలలో ఇస్లాం వ్యాపించినది. యూదులు భయంతో నిండిన కళ్ళతో ఈ దృశ్యాలను చూసేవారు. ఏం జరుగబోతుందో దేవునికే తెలుసు అని మనస్సులో ఆలోచించేవారు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట224-227, మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ)

హజ్రత్ ముస్అబ్ రజియల్లాహు తాలా అన్‌హు ప్రచారం వలన అనేక మంది ఇస్లాంను స్వీకరించారు. వారు రజి 13వ నబ్వీ సంవత్సరములో మదీనాకు చెందిన 70 మంది అన్సార్‌లతో కూడిన బృందముతో హజ్ చేయుటకు మక్కాకు బయలు దేరినారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో అనేక కథనాలను ఆధారము చేసుకొని హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా వ్రాసారు:

తరువాతి సంవత్సరం అనగా 13వ నబ్వీలో జిల్ హజ్ మాసంలో ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగకు చెందిన కొన్ని వందల మంది మక్కా చేరుకొనిరి. వారిలో 70 మంది బహుశా ఇస్లాంను స్వీకరించిన వారైన లేదా ఇస్లాంను స్వీకరించుటకు సిద్ధముగా ఉన్నవారైన కావచ్చు. మొత్తానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకోవడం కోసం మక్కాకు వచ్చారు. వారితో పాటు ముస్అబ్ బిన్ ఉమైర్ రజి కూడ వచ్చారు. అప్పటి వరకు ముస్అబ్ గారి తల్లి సజీవంగానే ఉన్నారు. కాని అన్యారాధకురాలుగానే ఉన్నారు. అయినా కూడ వారిని చాలా ప్రేమించేవారు. మస్అబ్ రజి వస్తున్నారనే విషయం తెలియగానే ముందుగా వచ్చి తనను కలవమని, ఆ తరువాత ఇతరులను కలవమని కబురు పంపినది. అందుకు ముస్అబ్ నేను ఇప్పటి వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకోలేదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసిన తరువాత మీ వద్దకు వచ్చెదనని సమాధానం పంపినారు. అలా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొని, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అక్కడి పరిస్థితులను గూర్చి వివరించి ఆ తరువాత తన తల్లిని చూచుటకు వెళ్ళిరి. అందుకు వారి తల్లి ముందుగా తనను చూడడానికి రాలేదని కోపాన్ని ప్రదర్శించింది. ఆ తరువాత ముస్అబ్‌ను చూసి బాగా ఏడ్చింది. ఆపై తన బాధను చెప్పుకుంది. అందుకు ముస్అబ్ అమ్మా! నేను నీకు ఒక మంచి మాట చెబుతాను విను. అది నీకు చాలా లాభమును చేకూర్చును. మన ఈ గొడవలన్నింటికి పరిష్కార మార్గం కూడ. అందుకు వారి తల్లి ఏమిటి ఆ విషయం? అని అడుగగా, ముస్అబ్ చాలా నెమ్మదిగా అదేమనగా నీవు ఈ విగ్రహారాధనను విడిచి పెట్టి ఇస్లాంను స్వీకరించుమని సమాధానమిచ్చెను. ఆమే చాలా పురాతన విగ్రహారాధకురాలు. కావున ఈ సమాధానం వినగానే అరవడం ప్రారంభించింది. నక్షత్రాల సాక్షిగా తెల్పుచున్నాను. నేను నీ ధర్మాన్ని ఎన్నడు స్వీకరించను అని తెలిపి ముస్అబ్‌ను పట్టుకొని బంధించుమని తమ బంధువులకు సైగ చేసింది. కాని ముస్అబ్ రజి తప్పించుకొని పారిపోయినారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 227, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ)

హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజిను గూర్చి చాలా కథనాలు గలవు. ఇక ముందు కూడ కొనసాగును. కాని నేను ఈ రోజు రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించదలిచాను. కావున ఇప్పుడు వారి గూర్చి కూడ వివరించాలి. కావున నేను రాబోవు జుమాలో హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ రజి ప్రస్తావనను కొనసాగించెదను. ఇన్షా అల్లాహ్.

చదివించాల్సిన రెండు అంత్యక్రియ ప్రార్థనలలో మొదటిది గౌ॥ మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారిది. వీరి తండ్రి పేరు గౌ॥ మలిక్ ముజఫ్ఫర్ అహ్మద్. వీరు 22 ఫిబ్రవరి తేదీన 84 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు కొంత కాలము నుండి కాలేయ వ్యాధితో బాధ పడుచుండెను. గత పది రోజుల నుండి తాహిర్ హార్ట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత వీరు తమ నిజమైన సృష్టికర్త వద్దకు చేరుకొనిరి. వీరు వసియ్యత్ చేసిరి. భార్యతో పాటు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలను వీరు తమ జ్ఞాపకార్థం విడిచిరి. మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారి తాత (తండ్రి తరపున) హజ్రత్ డా॥ జఫర్ చౌధ్రి గారు ధరమ్ కోట్ రంధావా నివాసులు కాగా వీరి తాత (తల్లి తరపున) హజ్రత్ షేఖ్ అబ్దుల్ కరీమ్ గారు ఘాజీపూర్ జిల్లా గుర్దాస్‌పూర్ వాస్తవ్యులు. సత్యవంతులైన వీరిద్దరు అనగా తండ్రి తరపున, తల్లి తరపున తాతలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసి, సహాబా సత్కారము పొందిరి. మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారి వివాహము 1968వ సం॥లో సల్మా జావేద్ గారితో జరిగినది. ఆమె కీ॥ శే॥లైన సూఫి హామిద్ గారి కుమార్తె. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహాబా హజ్రత్ హాఫిజ్ సూఫీ గులాం ముహమ్మద్ మారీషస్ దేశ ముబల్లిఘ్ గారి మనుమరాలు (తండ్రి తరపున). ఇలాగే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహాబా హజ్రత్ డా॥ జఫర్ హుసేన్ గారి మనుమరాలు. (తల్లి తరపున). హజ్రత్ హాఫిజ్ సూఫీ గులాం ముహమ్మద్ మారీషస్ దేశ ముబల్లిఘ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 313 సహాబాలలో ఒకరు. కావున మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారి దాదా, నానా, వారి సతీమణి దాదా, నానా నలుగురు అల్లాహ్ తఆలా కృపానుసారము సహాబాలే.

తమ జీవితమును సమర్పించుట గురించి ఒక సారి మలిక్ గారిట్లు తెలిపిరి. సమర్పణ గురించి నాకు శ్రద్ధ కలిగిన సందర్భము ఏమనగా నేను 1982వ సం॥లో అన్సారుల్లాహ్ ఇజ్తిమాలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఉపన్యాసము వింటుండగా హుజూర్ తమ ఉపన్యాసములో జీవిత సమర్పణ ప్రాముఖ్యతను తెలిపిరి. ఉపన్యాసము చివరలో మీ చివరి శ్వాస దైవమార్గములో సేవ చేయుచూ వీడవలెనని మీరు ఆశించరా? అనే వాక్యాన్ని పలికారు. కావున ఈ వాక్యము నాకు టర్నింగ్ పాయింట్‌గా నిలిచినది. నేను సమర్పించగలనా అని నేను ఆలోచనలో మునిగిపోయాను. ఆ తర్వాత వీరు తమను తాము సమర్పించుటకు నిర్ణయించుకొనిరి. 10 ఆగస్టు 1983వ తేదీన సమర్పణ కొరకు తమ విన్నపమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలాకు పంపిరి. కనుక 18 ఆగస్టు 1983వ

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

| ఇమామ్ వాఖ్యములు | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

తేదీన హుజూర్ వీరి వినతి పత్రాన్ని ఆమోదించారు. మీరు మీ పనులను ముగించుకొని రాగలరని కూడ తెలిపిరి. అప్పటి వరకు వీరు స్వంతముగా వ్యాపారము చేస్తుండిరి. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా 28 ఆగస్టు 1983వ రోజున సనత్ వ తిజారత్ విభాగములో వీరిని ఉద్యోగిగా నియమించిరి. కావున అక్టోబర్ ఒకటి 1983వ తేదీన వీరు వకాలత్ సనత్ వ తిజారత్ విభాగములో హాజరైనారు. సమర్పణ కంటే ముందు వీరు మొదటి 16 సంవత్సరములు పంజాబ్ ప్రభుత్వములో సెక్రటరిగా ఉద్యోగము చేసి, ఆ తర్వాత పది సంవత్సరముల వరకు స్వంత ముగా వ్యాపారము చేసినారు. నవంబర్ 1983 లో వీరు మేనేజర్ పత్రిక రీవ్యూ ఆఫ్ రిలిజియన్‌గా నియమితులైరి. 84వ సం॥లో ముఆవిన్ నాజిర్ జియాఫత్‌గా నియమితులైరి. 20 ఏప్రిల్ 1983 నుండి జూలై 2016 వరకు నాయిబ్ నాజిర్ జియాఫత్‌గా విధులు నిర్వహించు అనుగ్రహము పొందిరి. 1990వ సం॥లో యక్సద్ యతామా కమిటి ఏర్పడినప్పుడు దీనికి మొదటి కార్యదర్శిగా వీరు నియమితులైనారు. సుమారు 20 సంవత్సరముల వరకు వీరు ఈ సేవలు చేయు అనుగ్రహము పొందిరి. ఖుద్దాముల్ అహ్మదియ్య పాకిస్తాన్‌లో 1968వ సం॥ నుండి 1970వ సం॥ వరకు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యలో ఖాయిద్ జిల్లా, ప్రాంతీయ ఖాయిద్ లాహోర్ గా సేవలందించారు. ఈ కాల వ్యవధి సుమారు 10 సం॥లు అవుతుంది. 1984వ సం॥ నుండి 2014వ సం॥ వరకు సుమారు 31 సం॥లు అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌లో ఖాయిద్ తహ్రీకె జదీద్, ఖాయిద్ తర్బియత్, ఖాయిద్ ఇషాఅత్‌గా వున్నారు. చివరి 5 సం॥లు సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్, నాయిబ్ సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌గా సేవలందించు అనుగ్రహము పొందినారు.

వీరు ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటన తెలుపుతు ఇట్లనిరి. ఉద్యోగములో ఉన్నప్పుడు మాకు అధికారిగా ఉన్న ఒకరు చాలా అసూయను కలిగి ఉండేవారు. తమ మౌల్వీలను తరచుగా సంభాషించుటకు నా దగ్గరికి తీసుకొచ్చేవారు. ఇదే తరహాలో ఒక సారి అప్పటి పెద్ద ధర్మ పండితులైన అల్లామా ప్రొఫెసర్ ఖాలిద్ మహ్మూద్ గారిని నా దగ్గరికి తీసుకొచ్చిరి. వారితో చర్చ మొదలయ్యెను. ఆ ఆలిమ్ నాకు సరియైన సమాధానాలు ఇవ్వలేక నిస్సహాయుడైనప్పుడు మౌల్వీల అలవాటు ప్రకారము కోపముతో దూషించడం మొదలు పెట్టిరి. సమస్య శృతి మించుతుందని అబ్దుర్రహ్మాన్ అను నామము గల నా అధికారి భావించి నన్ను ఓ దారుస్తు నాతో ఇట్లనిరి. ఈ మౌల్వీ గారు చాలా కోపముతో మాట్లాడుతున్నారు. కాని మీ జమాఅత్ సభ్యులు అల్లాహ్ తఆలాతో సంబంధము కలిగి వున్నారని వీరు నమ్ముతారు. మౌలానా గారిట్లంటారు. వీరు అల్లాహ్, ప్రవక్తను, గ్రంధము అనగా పవిత్ర ఖుర్‌ఆన్‌పై ఎన్నో దౌర్జన్యములు చేశారు. వాటి వలన వీరిని అల్లాహ్ నాశనము చేసేదే. అనగా అల్లాహ్ తఆలాపైన, ప్రవక్తపైన, పవిత్ర ఖుర్‌ఆన్‌పైన ఎన్ని దౌర్జన్యాలు చేశారనగా అల్లాహ్ తఆలా వీరిని నాశనము చేసేవాడే. కాని ఎందుకు నాశనము చేయలేదనగా, వీరెందుకు తప్పించుకున్నారనగా వీరు తమ ప్రార్థనలలో బాగా రోధిస్తారు. మలిక్ గారిట్లు తెలిపిరి. అల్లామా గారు నాకీ విషయము వ్రాసివ్వండని నేను వేడుకుంటిని. బదులుగా మౌలానా గారిట్లనిరి. నేడు నేను వ్రాసిచ్చినచో రేపు మీరు పత్రికలో ముద్రిస్తారు. అహ్మదీయుల భక్తిపరమైన రోధన ఎల్లప్పుడు అహ్మదీయులకు పనికి వస్తుందని, అల్లాహ్ తఆలా అహ్మదీయుల దుఆలను వింటాడని ప్రత్యర్థులు కూడ ఒప్పుకొంటారు. మనము తప్పుదోవలో ఉన్నామని భావిస్తూ కూడ అల్లాహ్ మన దుఆలనే వింటాడని వీరు నమ్ముతున్నారు. అల్లాహ్ తఆలా వీరికి గుణపాఠం నేర్పించుగాక! . ఏ జాతినైతే వీరు తప్పుదోవ పట్టించారో అల్లాహ్ తఆలా వీరి మోసము, కుట్రలు, తప్పుడు మార్గదర్శనము నుండి ఆ జాతికి కూడ విముక్తి కల్పించుగాక! ముఆవిన్ నాజిర్ అయిన మన ఉసామా అజ్‌హర్ గారు ఇట్లు వ్రాసిరి. మలిక్ మునవ్వర్ అహ్మద్ జావేద్ గారు గొప్ప స్థాయిలో నిర్వహన ప్రతిభ కలిగి ఉండేవారు. రాత్రి పూట నిద్ర లేచి దారుజ్జియాఫత్‌ను పర్యవేక్షించేవారు. ఉద్యోగులను సమీక్షించేవారు, వాతావరణమును బట్టి వారి కొరకు టీ, గుడ్లు ఏర్పాట్లు చేసేవారు. దారుజ్జియాఫత్ సిబ్బంది పట్ల చాలా ప్రేమానురాగములతో, సానుభూతితో వ్యవహరించేవారు. ప్రతి ఉద్యోగి కుటుంబ సభ్యుల గురించి వాకబు చేసేవారు. రహస్యముగా సాధ్యమైనంత వరకు ఆర్థిక సహాయము అందించేవారు. వారి కుమారుడు మరియు అల్లుడు నదీమ్ గారిట్లు వ్రాసిరి. మలిక్ గారు వారితో ఒక సారి ఇట్లనిరి. మొదటి విషయమేమనగా వారు నమాజుల గురించి నాకు చాలా తాకీదు చేసేవారు, అలాగే ఖిలాఫత్‌తో ప్రేమ, ధర్మ సేవ గురించి కూడ ప్రోత్సహించేవారు. వారు నాకొక సారి ఇట్లు చెప్పిరి. ఉద్యోగ విరమణ అనగా రిటైర్మెంట్ తర్వాత నేనొక రోజు అదనపు చందాలను సగం వరకు కుదిస్తానని నిర్ణయించు కొంటిని. ఎందుకనగా ఇప్పుడు నాకు లభించే వేతనము తగ్గి పోయినది. కనుక నేను నా చందాల వాగ్దానముల పట్టిక సిద్ధము చేసుకొని, నిద్ర పోయాను. రాత్రి నేను స్వప్నములో ఇలా చూచితిని. అల్లాహ్ తఆలా నా వద్దకు వచ్చెను. అల్లాహ్ తఆలా నాతో ఇట్లనెను. నేను సకల లోకాలకు సంరక్షకుడను. నువ్వు నీ చందాలను సగం వరకు కుదించినావని నేను విన్నాను. నాతో రా నేను నా లోకము నీకు చూపిస్తాను. అనంతరం అల్లాహ్ తఆలా నాకు తన పర్వతములు చూపించెను, అడవులు చూపించెను. లోయలు, నదులు, తోటలు కూడ చూపించెను. అన్నిటికి యజమాని నేను అయినప్పుడు నీకు చింతన ఎలా? ఇంత వరకు విన్న తర్వాత నాకు మెలుకువ వచ్చెను. కనుక చందాలను సగం చేయాలనే నా సంకల్పమును నేను విరమించు కొంటిని. అనంతరం అలాగే చందాలు చెల్లించడం మొదలు పెట్టితిని.

వారి భార్య ఇలా తెలిపినది. జీవితమును అంకితం చేసే ముందు వ్యాపారము చేస్తున్న సమయంలో డబ్బులు జేబులో పెట్టుకొని చలి కాలములో రాత్రి పూట రోడ్డుపైకి వేళ్ళే వారు. ఇంతటి రాత్రి సమయంలో నిజముగా అవసరమున్న వ్యక్తియే రోడ్లపై కనిపించును అని వీరు కూడ రోడ్లపై నిలబడే వారు. ఈ క్రమంలోనే ఒక సారి ఒక వ్యక్తి నా తల్లి తీవ్ర అనారోగ్యానికి గురైనది. కాని నా దగ్గర డబ్బులు లేవు నేను ఆపదలో ఉన్నాను అని చెప్పగా వారు తమ వద్ద వున్న డబ్బులన్ని అతనికి ఇచ్చి, ఇంటికి తిరిగి వచ్చేశారు.

ముఆవిన్ నాజిర్ జియాఫత్ అయిన ఆసిఫ్ మజీద్ మురబ్బి గారిట్లు తెలిపిరి. కొన్ని సార్లు అతిథులు ఎక్కువగా వచ్చినప్పుడు అతిథుల నివాసము కొరకు ఇబ్బందులు ఏర్పడేవి. కొందరు అతిథులు యద్ధేచ్ఛగా వచ్చి గట్టిగా, కఠినముగా మాట్లాడేవారు. కాని ఈ స్వర్గీయులు ఎంతో చిరునవ్వుతో వారి మాటలన్నింటిని వినేవారు. కొన్ని సార్లు చేతులు జోడించి క్షమాపణ కోరడంను కూడ నేను చూశాను. వారి పిల్లల వయసున్న అతిథులతో కూడ వారు క్షమాపణలను కోరేవారు. అతిథులు వెళ్ళిపోయిన తర్వాత మలిక్ గారు మీరు ఈ బాలునితో క్షమాపణ కోరినందుకు నాకు బాధ కలిగినదని నేను తెలుపగా వారిట్లనిరి. నీకెందుకు బాధ కలగినది చేతులు నేను జోడించాను నువ్వు కాదు కదా? వీరు ఎవరి అతిథులు? తెలియాదా అని అనేవారు. ఆపై







హజ్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం అతిథులకు నచ్చ చెప్పుటకు పాదరక్షలు లేకుండానే పరుగెత్తుకొని వెళ్ళి అతిథులను సంతృప్తి పరిచి తిరిగి తీసుక వచ్చిన విషయాన్ని గుర్తు చేసేవారు.

ఆసిఫ్ గారు ఇంకా ఇట్లు తెలిపిరి. నేను ఒక సారి వారి కార్యాలయ ములో కూర్చొని వుండగా వారొక సంఘటన నాకు వినిపించిరి. ఒక రోజు ఒక వయోజనుడు చాలా కోపముతో నా గదిలోకి ప్రవేశించెను. పంజాబీ భాషలో మలిక్ గారినుద్దేశించి నువ్వే మలిక్ మునవ్వర్ జావేదా? అని అడిగెను. అందుకు నేనే మలిక్ మునవ్వర్ జావేద్‌నని వారు సమాధానమిచ్చిరి. ఆ వయోజనుడు ఈ సత్రము నీ తండ్రిదను కుంటున్నావా? అని అడిగెను. అందుకు మలిక్ గారు ఇది నా తండ్రిది కాదు. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లంగర్ ఖానా, వారు నాకు మీకు ఇరువురికి సంయుక్త తండ్రి అవుతారు అని సమాధానమిచ్చిరి. ఇది విని ఆ వయోజనుడు సంతృప్తి చెందెను. కావున ఆ వయోజనుడు చాలా శాంతితో తమ సమస్యను తెల్పి వెళ్ళి పోయెను. కొన్ని సార్లు అతిథులు కూడ చాలా కఠినముగా వ్యవహరి స్తుంటారు. దారుజ్జియాఫత్‌లో మాతో ఇలా వ్యవహరిస్తుంటారు, అలా వ్యవహరిస్తుంటారని నాకు కూడ ఫిర్యాదులు అందుతాయి. కాని విచారణ చేయించగా అతిథులలో కూడ ఓర్పు నశించినదని తెలుస్తుంది. నిజమే మన శాఖ సిబ్బంది, మనము అతిథులను గౌరవించవలెను. కాని కొన్ని సార్లు ఇటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు అతిథులు సైతం నిర్వహకులకు సహకరించుటకు ప్రయత్నించవలెను. ఏది ఏమైనప్పటికి మలిక్ గారు తమ జీవిత అంకిత హక్కును చెల్లించారు. నేను నాజిర్ ఆలాగా వున్నప్పుడు నాజిర్ జియాఫత్‌గా కూడ ఉన్నాను. అప్పుడు వీరు నాయిబ్ నాజిర్ జియాఫత్‌గా ఉండేవారు. జమాఅత్ ధనమును చాలా జాగ్రతగా ఖర్చు చేయడంను నేను గమనించాను. నిజాన్ని చెప్పుటకు ఎన్నడు వెనుకాడేవారు కాదు. నాకు నాయిబ్‌గా వున్నను జమాఅత్ ప్రయోజనము కొరకు ఏదైనా విషయము మంచిదైనచో నేను మరొక విషయము చెప్పినచో సంకోచించకుండా నా అభిప్రాయానికి వ్యతిరేకంగా సలహా ఇచ్చేవారు. ఇది ఇలా చేసినచో బాగుంటుందని అనే వారు. ఇటువంటి విశిష్టత ప్రతి జీవిత సమర్పితునిలో ఉండవలెను. అనగా తమ అభిప్రాయమును గౌరవ మర్యాదలతో సరియైన పద్ధతిలో వ్యక్తపర్చవలెను. ఖిలాఫత్ పట్ల వారికి విధేయత భావం చాలా గొప్పగా ఉండేది. ఈ విషయము వారి ప్రతి ఉత్తరము ద్వారా వ్యక్తమయ్యేది. నన్ను వారు రెండు సార్లు కలిశారు. ప్రతి సారి ఈ విధేయత చాలా స్పష్టముగా కనిపించేది.

అల్లాహ్ తఆలా వారిని కరుణించి, క్షమించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి భార్యా పిల్లలకు సహనము, స్థైర్యమును కలిగించు గాక! వారి పుణ్యములను వారి సంతానం కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

రెండవ అంత్యక్రియ ప్రార్థన గౌ॥ ప్రొఫెసర్ మునవ్వర్ షమీమ్ ఖాలిద్ తండ్రి షేఖ్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారిది. వీరు 16 ఫిబ్రవరి 2020వ తేదీన రబ్వాలో సుమారు 81 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. నేను చెప్పినట్లు వీరి తండ్రి షేఖ్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారు నాజిర్ కాక ముందు టి.ఐ.కళాశాలలో ప్రొఫెసర్‌గా బోధించేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని గారు వీరిని నాజిర్ బైతుల్ మాల్ ఆమద్‌గా నియమించిరి. చాలా సుదీర్ఘ కాలము వరకు వీరు నాజిర్ బైతుల్ ఆమద్‌గా సేవలందించారు. అనంతరం హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు వీరిని సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యాగా నియమించిరి. ఈ షమీమ్ ఖాలిద్ గారు వీరి ప్రథమ కుమారుడు. రెండవ భార్య, షాహిదహ్ మునవ్వర్ షమీమ్ గారున్నారు. మొదటి భార్య మృతి చెందినది. మొదటి భార్యకు ఒక కుమారుడు ఉన్నాడు. ఖాలిద్ అన్వర్ అను నామము గల వీరు కెనడాలో నివాసముంటున్నారు. 1964 సం॥లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పుడు సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్యాగా బాధ్యతలు నిర్వహించేవారు. అప్పుడు వారు మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారి నికాహ్ మస్‌జిద్ ముబారక్‌లో చదివించారు. ఆ సందర్భమున హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ గారు, ప్రొఫెసర్ మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారు నాకు అతి దగ్గరి మిత్రువులైన ప్రొఫెసర్ మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారి కుమారులని. నా కుమారుల వలె వీరు కూడ నాకు ప్రియమైన వారని తెలిపారు. వీరి తండ్రి గారితో కూడ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ గారికి సమీప సంబంధముండెను. మజ్లిస్ అన్సారుల్లాహ్ పాకిస్తాన్‌లో వీరు 28 సంవత్సరముల వరకు సేవలందించారు. కళాశాల ప్రభుత్వ పరంగా మారనంత వరకు వీరు టి.ఐ.కళాశాలలో ప్రొఫెసర్‌గా బోధించేవారు. నా దృష్టిలో ప్రభుత్వ హోదా లభించిన తర్వాత కూడ వీరు అధిక కాలము రబ్వా కళాశాలలోనే బోధించారు.

వీరు మహ్‌బూబ్ ఆలమ్ ఖాలిద్ గారి కుమారులనే విషయము నేను ఇంతకు ముందే తెలిపినాను. షమీమ్ ఖాలిద్ గారి తాత (తండ్రి తరపున) మౌల్వీ ఫర్‌జంద్ అలీ ఖాన్ గారు గతంలో మస్‌జిద్ ఫజల్ లండన్‌లో ఇమాంగా కూడ ఉన్నారు. నాజిర్ బైతుల్ మాల్‌గా కూడ సేవలందించారు. మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారి రెండవ భార్య షాహిదహ్ గారిట్లు వ్రాసారు. మునవ్వర్ షమీమ్ ఖాలిద్ గారిలో అనేక ప్రత్యేకతలు గలవు. అన్నిటికంటే మొదటి విశిష్టత వర్తమాన ఖలీఫా పట్ల అమితమైన ప్రేమ, విశ్వాసము, విధేయత గలదు. ఖుత్బాలను చాలా శ్రద్ధగా వినేవారు. అనంతరం చాలా విషయములను వెలికి తీసేవారు. నమాజులు, ఉపవాసములుండేవారు. తహజ్జుద్ నమాజ్ సలుపేవారు. ఐదు పూటలు బాజమాఅత్ నమాజ్ చదివేవారు. అనారోగ్యము వలన మస్‌జిద్ వెళ్ళలేక పోయినప్పుడు చాలా బాధ పడేవారు. నేను మస్‌జిద్‌కు వెళ్ళలేక పోవుచున్నానని గద్గధ స్వరముతో చెప్పేవారు. వారు తమ అనారోగ్య కాలమును కూడ చాలా ఓర్పు, సహనము, ధైర్యముతో ఎలాంటి అసహనమును ప్రదర్శించకుండా గడిపారు. ఎన్నడు ఫిర్యాదు చేయలేదు. ఎల్లప్పుడు అల్‌హందు లిల్లాహ్ అనేవారు. ధార్మిక సేవాభావం, వినయము, విశ్వసనీయత, శ్రమించు తత్వం వంటి ప్రత్యేకతలు వీరిలో గలవు. చాలా మౌనముగా సేవలందించేవారు. కళాశాలలో బోధించు సమయంలో ఎంతో ఆప్యాయత, విశ్వసనీయతతో, ప్రేమతో వ్యవహరించేవారు. నేను కూడ కొంత కాలము వరకు వారి శిష్యునిగా ఉన్నాను. ఖిలాఫత్ వ్యవస్థ, జమాఅత్ వ్యవస్థను చాలా గట్టిగా పాటించేవారు. విధేయత వహించేవారు. ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత కూడ నా పట్ల చాలా అసాధారణమైన వ్యవహారమును ప్రదర్శించేవారు.

అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించు గాక! తమ ప్రియులలో వారికి స్థానము కల్పించుగాక! వారి వారసులు వారి పుణ్యములను కొనసాగింతురు గాక! జుమా నమాజ్ తర్వాత నేను వీరిద్దరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. ఇన్‌షాఅల్లాహ్.


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

## హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల విశిష్టతలు:

మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుల సంఘటణలను చదివిన్నప్పుడు, లేదా విన్నప్పుడు వారి స్వభావంను ,సత్యమును, గుర్తించుటకు వారి వ్యాకులత, వారి ప్రాణము, ధనము, త్యాగము చేయు ప్రయత్నపు వ్యాకులత, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రేమానురాగంను తమ తమ ఉత్సాహాము, ఆలోచనలను అనుసరించిన ప్రమాణముల బహిర్గతం మనకు కనిపించును. వీరు మొదటి వారితో కలిసేందుకు తమ తమ పద్దుతులలో బాధ్యతను నిర్వర్తించు వారగుటకు కృషి చేసేవారు. ప్రతి ఒక్కరికి ఒక్కొక్క విధానం ఉండెను. వారిని చూసిన వారు, వారితో సన్నిహిత సంబంధమున్న వారు, తమ తమ విధానము, ప్రవర్తన పరంగా, తమ తమ స్థోమత మెరకు ఉపదేశము పొందిరి. లేదా కొన్ని విషయమలతో ఫలితమును రాబట్టిరి.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు స్వయంగా ఆ అనుచరులలో ఒకరు. సుమారు అనుచరులందరితో లేదా కనీసం వారు సంఘటణలను ప్రస్థావించే వారితోనైన వారికి స్వీయ అనుబంధము ఉండేది. వారు అనుచరుల సంఘటణలను ప్రస్థావించునప్పుడు, వాటి ఫలితములను రాబట్టి వాటిని ఉ పదేశములుగా బహిర్గత పర్చినప్పుడు వాటి ప్రభావం ప్రత్యేకంగా హృదయంపై పడును. ఒక్కోక్క సారి మనము ఒక సంఘటణను ఒక రకముగా ఆలోచించెదము. కాని గ్రహించినచో వివిధ కోణములు మన ముందుకు వచ్చును. మరియు ఒకే సంఘటణ వివిధ రకాలుగా ఉపదేశముగును. ఉ దా॥ మౌల్వి బుర్హానోద్దిన్ జిహ్‌లమి గారి సంఘటణ గలదు. దీనిని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ ( ర.అ) గారు తమ పద్దతిలో ప్రస్థావించిరి.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారితో మౌల్వి బుర్హానోద్దిన్ గారు మొదటి సారి కలసిన సన్నివేశం ఒక విచిత్రమైన సంఘటణఅని హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) ప్రస్థావించిరి. నేను (అనగా మౌల్వి బుర్హానోద్దిన్ గారు) ఖాదియాన్ వచ్చినప్పుడు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గుర్దాస్‌పూర్‌లో ఉండిరి. అందుకే అక్కడికి వెళ్ళితిని. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విడిది చేసిన గృహమునకు ఒక ప్రక్కన తోట యుండెను. క్రీ॥ శే॥ హామిద్ అలీ గారు ద్వారము వద్ద కూర్చొనిరి. లోనికి వెళ్ళుటకు అతను అనుమతించ లేదు. అందువలన నేను రహస్యంగా తలపు వద్దకు చేరుకొని, చిన్నగా తలపు తీసి చూడగా హ్రజత్ గారు అటు ఇటు నడుచుచు, త్వర త్వరగా అడుగులు వేయుచుండిరి.(ఈ సంఘటణను మనము అనేక సంర్భములలో విన్నాము. మౌల్వి గారు ఇట్లనిరి: ) నేను వెంటనే వెనిక్కి తిరిగి, వేగముగా అడుగులు వేయుచున్న ఈ వ్యక్తి సత్యవంతుడే, తప్పక ఇతను ఏదో సుదూర ప్రాంతమునకు చేరుకోవలసి యున్నది, అందుకే ఇంత వేగముగా అడుగులు వేయు చున్నాడని నేను భావించితిని. (హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి). వీరు వహాభీ వర్గియులైనను ఈ విధముగా అలోచించుట చాలా ఆశ్చర్యకర విషయం. ఎందుకనగా సాధారణముగా వీరు పట్టు వీడకుండ మొండిగా వ్యవహరిస్తుంటారు. (అనగా వహాభీ జనులు మొండివారు–కఠిన స్వభావులు)

ఇక్కడ మీరు గమనించవచ్చును! అల్లాహ్ తాలా మౌల్వి గారికి సత్యమును గ్రహించు అనుగ్రహమును ప్రసాధించ దల్చినందున ఏటువంటి పవిత్ర ఖుర్‌ఆన్ నిదర్శనము, హదీస్ నిదర్శనము లేదా మరే నిదర్శనమును అర్దం చేసుకోవలనే ఆలోచన కలుగలేదు. వహాభీలు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిదప దైవవాణి, సూవార్తల ద్వారం ముయబడినదని ఖచ్చితముగా విశ్వసించెదరు. బహుశా వారు ప్రవక్తలకు, అవతారులకు మాపై ఏ ఆధిపత్యం లేదనికూడ భావించుకొందురు (అల్లాహ్ క్షమించుగాక !) ఏవిధముగానైతే మేము ఉన్నామో, ఇతర జనులు గలరో, అదే విధముగా ప్రవక్తలు కూడ మానవులే, అవతారులు కూడ మానవులే అని కూడ భావించుకొందురు. వారి గూర్చి తెలియని వారు మీలో ఉన్నందున వారిని గూర్చి సంక్షిప్తంగా తెలుపెదను.

వారి ఈ తప్పుడు అభిప్రాయాన్ని దూరం చేయుటకు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా తెల్పిరి: ప్రవక్తల ఉనికి కూడ ఒక వర్షం లాంటిదే, అ ఉనికి అత్యంత ఘనత గలైది యుండును, సుగుణాలన్ని సంయుక్తమై ఉండును, ప్రపంచీకుల కొరకు వారిలో శుభములుండును. అంతటి ఘనత గల వారిని సాధరణ మానవుల వలే భావించుట మహా పాపం.( ప్రవక్తలు కూడ మావలె మానవులే అని వహాభీలు భావించుకొన్నట్లు) ప్రవక్తలతో,సత్పుర్షులతో అభిమానంతో మసలుకొన్నచో విశ్వాసపు శక్తి పటిష్ఠమవుతుంది.

ప్రవక్తలతో, సత్పుర్షులతో అభిమానంతో మసలుకొన్నచో విశ్వాసం పటిష్టమవుతుందనేది ఇందులో గల ప్రత్యేకమైన ఆంశం. మొత్తమునకు హ్రజత్ మౌల్వి బుర్హానోద్దిన్ గారి సత్య స్వభావం హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం త్వరగా నడుచటనే సత్యసంకేతముగా భావించెను. అల్లాహ్ తాలా ప్రత్యేక ఆప్యాతచూపు మౌల్వి గారిపై పడెను. ఎందుకనగా నిదర్శనములను విని, సంకేతములను చూసి కూడ నమ్మని వారున్నారు. వహాభీలందరు కఠిన హృదయులుగా ఉంటారని మనము అనుట కూడ సమంజసము కాదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యమును విశ్వసించి వారి బైఅత్ చేసిన వారిలో వేలాది మంది ఆఫ్రికాకు చెందినవారు యున్నారు. సువార్తవాణి ఎల్లప్పుడు అవసరముండ వలెననే భావన కూడ వారిలో కల్గినది. దైవ మిత్రులు, సందేశహరులు వర్షము వలె యుందురు. వారి రాకతో భూమి సశ్యశ్యామలముగా యుండునని వారికి తెలసినది . కావున ఆధ్యాత్మిక సశ్యశ్యామలము కొరకు దైవ వాణి కొనసాగుట తప్పని సరి.

మరల హ్రజత్ సేఠ్ అబ్దుర్రహ్మాన్ మద్రాస్ నివాసులు గారి స్వచ్ఛతతో,త్యాగముతో కూడిన ఒక సంఘటణను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు తెల్పిరి. సేఠ్ అబ్దుర్రహ్మాన్ గారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంలోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారు ఎంతో విధేయులై యుండిరి, అతిగా ప్రచారం చేసే వారు.వారి ఈ సంఘటనను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చాలా బాధతో వినిపించెవారు.(హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారు తెల్పిరి.) ఈ సంఘటణ నాకు ఎప్పుడు గుర్తుకొచ్చిన వారి కొరకు దు:ఆ చేయాలని ఉంటుంది. ఆరంభములో వారి ఆర్ధిక స్థితి చాలా మంచిగా యుండెను. ఆ సమయంలో కూడ వారు ధర్మము కొరకు చాలా త్యాగము చేసేవారు, నెలకు మూడు, నాలుగు, ఐదువందల రుపాయల వరకు చంధా పంపేవారు. దైవ నిర్ణయము ప్రకారము పలు తప్పుడు నిర్ణయములు తీసుకొనిరి.( అనగా వ్యాపార విషయంలో వారు కొన్నితప్పుడు నిర్ణయాలు తీసుకొనిరి,) అందువలన వలన వారి వ్యాపారము పూర్తిగా దిగజారి పోయెను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఈ క్రింది దైవ వాణి వారిని గూర్చి యే అందినది.

ఖాదిర్ హై వో బార్గాహ్, జో టూటా కామ్ బనాదే,
బనా బనాయా తోడ్‌దే కోయి ఉస్‌కా బేద్‌నా పావే

అనగా విఛ్చినమైన కార్యము మంచిగా చేయు సర్వశక్తివంతుడు అల్లాహ్‌యే,– శ్రేష్ఠమైన కార్యమును విఛ్చిన్నము చేయును ఎవరు అతని రహస్యమును తెలసుకోలెరు.

ఈ దైవ వాణి అందినప్పుడు సేఠ్ గారి వ్యాపారము మెరుగు అవునని అందరి ఆలోచనలు మొదటి పంక్తి ఖాదిర్ హై వో బార్గాహ్, జో టూటా కామ్ బనాదే, వైపే వెళ్ళినది. అందువలనే సేఠ్ గారి వ్యాపారము మరల చక్కదిద్దుకొనును అనే అర్ధం చేసుకొనిరి. కాని రెండవ పంక్తి బనా బనాయా తోడ్‌దే కోయి ఉస్‌కా బేద్‌నా పావే వైపు అనగామెదట కార్యము చక్కదిద్దుకొనును. తరువాత విఛ్చిన్నమగుననే రెండవ వరస గూర్చి ఎవరు ఆలోచించలేదు.పైగా దీనిని ఒక సాధారణ సిద్ధాంతముగా భావించిరి.సేఠ్ గారి వ్యాపారము దిగజారి పోయిన తరువాతరెండు మూడు సంవత్సరములలో పరిస్థితులు చక్కదిద్దుకొనెను. (ఈ దైవవాణి అందిన తరువాత వ్యాపారము మరల మెరుగు పడెను. మంచి స్థితి ఏర్పడెను.) కాని (రెండవ సారి) మరల దిగాజారిపోయెను. ఎంత వరకు దిగజారెననగా కొన్ని సార్లు ఆహారము కొరకు

కూడ వారి వద్ద ఏమియు ఉండేడిది కాదు. ఒక రోజు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు విచిత్ర పద్దతిలో వారిని గూర్చి ఇట్లు ప్రస్థావించిరి: సేఠ్ అబ్దుర్రహ్మాన్ హాజీ అల్లాహ్ రక్కా గారి వినమ్రత ఎంత గొప్ప స్థాయికి చేరుకున్నదనగా. వారు ఇప్పుడు ఐదు వందల రూపాయలను పంపిరి. ( ఏవరి వద్ద నుండో రూపాయలు వచ్చిన సందర్భమున ఈ విషయంను ప్రస్థావించిరి.) వారి కష్టములను చూసి ఏవరో ఒక మిత్రుడు మరల వ్యాపారము ప్రారంభించ గలరని లేదా స్టీల్ దుకాణం ప్రారంభించగలరని వారికి ఒక మిత్రుడు రెండు, మూడు వేల రూపాయలు ఇచ్చిరి. వాటిలో నుండి ఐదు వందల రూపాయలను హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి పంపుచు వారిట్లు వ్రాసిరి: చాలా కాలం నుండి నేను చంధా పంపలేక పోయినాను, అల్లాహ్ తాలా నాకు కొంత నగదు పంపినప్పుడు దీనిలో నుండి కొంతైన ధర్మము కొరకు ఇవ్వకపోవడాన్ని నా అభిమానం భరించలేదు. సారాంశము ఏమనగా ధర్మ సేవార్ధం వారిలో గొప్ప వినమ్రత యుండెడిది.

వారి ఆర్ధిక పరమైన త్యాగాలు ఎంత స్వచ్ఛమైనవో అనగా ఏ విధముగా చందాలు చెల్లించేవారు, ఒకవేళ చందాలు చెల్లించలేని స్థితి ఏర్పడినట్లయితే వారిలో ఏంతటి ఆవేధన ఉండేది, వారి సాధారణ పరిస్థితి ఏమిటి? ఆ ఆవేధనను వారు ఇతరులో ఏవిధముగా తెల్పేవారు అనే విషయాలను గూర్చి హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) గారు వారి వివరములన్నియు మరొక చోట ఇలా తెల్పిరి: వారి ఆర్ధిక పరిస్థితి చాలా దిగజారిన సమయంలో పైన తెల్పినట్లు కొన్ని సందర్బాలలో తినడానికి కూడ డబ్బులు ఉండేవి కావు. కొందరు స్నేహితులు వారికి సహాయం చేసేవారు. ఒక రోజు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక అహ్మదియేతరుని నుండి మనియార్డరు వచ్చినది. అందులో అతను : సేఠ్ అబ్దుర్రహ్మాన్ నాకు చాలా మంచి మిత్రులు. వారిపై నాకు చాలా మంచి ఉద్దేశము గలదు, నేను వారిని సత్పుర్షునిగా భావించుకుంటిని. అందుకే నేను వారి అభిమానిని, (ఇలా అహ్మదియేతరుడు వ్రాస్తున్నారు) ఒక రోజు నేను వారిని చాలా ఉధాసీన స్థితిలో చూసితిని. అందుకు గల కారణం ఏమిటని తెలసుకోగా నా వద్ద రూపాయలు ఉన్నప్పుడు నేను హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సన్నిదికి ధార్మిక సేవకై చందా పంపేవాడిని, కాని ఇప్పుడు నేను పంపలేక పోవుచున్నాను. (ఇలా అహ్మదియేతరుడు వ్రాస్తున్నారు) వారి ఈ భావన నా హృదయంపై చాలా ప్రభావంను చూపినది. అందుకే ప్రతి నెల నేను మీ సన్నిదికి రెండు, మూడు వందల రూపాయలు పంపించాలని ఒట్టు వేసుకున్నాను, అని వ్రాసిరి. ఆ విధముగా ఆ అహ్మదియేతరుడు రూపాయలు పంపించ సాగెను.(హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) గారు మరల ఇలా తెల్పిరి) ఒకరోజు సేఠ్ గారి నుండి బహుశా రెండు, మూడు వందల రూసాయల మనియార్డర్ వచ్చినది. ఆ మనియార్డర్ ను చూడగానే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇది సేఠ్ గారి మనియార్డర్, వారి ఆర్థిక సరిస్థితి చాలా ధీనంగా ఉన్నది, మరి ఈ మనియార్డర్ ఎలా పంపినారు అని అశ్చర్యపోయిరి. తదుపరి వారి నుండి ఒక లేఖ వచ్చెను. అందులో "నేను అప్పుల భారిన పడినాను, ఆ అప్పును తీర్చుటకై నా స్నేహితుని వద్ద నుండి కొంత ధనాన్ని తీసుకొంటిని, ఇంతలో మీ సన్నిదిలో కూడ కొద్ది మొత్తమును పంపినచో బాగుండునని పించినది. అందుకే కొద్ది ధనంతో అప్పు తీర్చినాను, మరి కొద్ది ధనాన్ని మీ సన్నిదికి పంపుచున్నాను అని వ్రాసిరి. ( సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి 23, పుట 402) ఇది వారిలో గల స్వచ్ఛత, వినమ్రత, త్యాగ స్ఫూర్తి,

మరో చోట హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) గారు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కాలంను వర్ణించుచు వారు ఏవిధముగా వారి ప్రకటణ తరువాత మసీహ్ మౌవూద్ అయినరు. ఏ విధముగా వారు సందేశహరులు, ప్రవక్తగా ప్రకటించుకొన్నారు, ఏదేని తమ స్వంత సామర్ధ్యము వలన గాకుండ ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వంలో వారికి ఈ స్థాయి ఎలా లభించెను. అయినను ముస్లింలలోని అధికులు వారిని ఎందుకు వ్యతిరేకించిరి. నేటికి మనము దీనినే చూస్తున్నాము. అను పలు అంశంల గార్చి ఇలా వ్రాసిరి: వారు సర్వ ధర్మములకు చాలెంజ్ ఇచ్చినందున క్రైస్తవులు, హిందువులు వారికి విరోదులైరి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని అవమానించుటకు అనేక ప్రయత్నములు చేయబడినవి. వారిపై వాజ్యములు మోపబడినవి. ఎంతగా అనగా మూడు మూడు నెలలు ప్రభుత్వ సెలవులు తప్ప వరసగా అనేక గంటలు న్యాస్థానవలో వారు నిలబడి వచ్చేది. ఒకరోజు న్యాయమూర్తి తమ శత్రుత్వం వలన మంచినీరు త్రాగుటకు కూడ అనుమతించలేదు. హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి: నేడు మనము ఈ విషయమును మరచి పోయినాము. కాని ఆ కాల విధేయుల కొరకు ఇది ఒక పెద్ద పరీక్షగా మారెను. చక్రవర్తులు నీ వస్త్రముల నుండి శుభములను అన్వేషించుదురు. నిన్ను విశ్వసించని వారు ప్రపంచములో అల్పజాతులుగా మారెదరని ఒకవైపు వారు అల్లాహ్ తాలా వాగ్ధానమును వినుచుండిరి. మరో వైపు ఇట్లు చూచుచుండిరి. నాలుగు, ఐదు వందల సామాన్య వేతనము పొందే ఒక హైందవ న్యాయమూర్తి వారిని నిలబెట్టించుకొని మంచినీరు కూడ త్రాగుటకు అనుమతించడం లేదు. తుదకు నిలబడి, నిలబడి వారి కళ్ళు తిరిగేవి, మరియు వారి కాళ్ళు అలసిపోయేవి, అల్లాహ్ తాలా ఇంతటి గొప్పవాగ్దానములు చేసె వ్యక్తి ఇతడేనా అని బలహీన విశ్వాసులు అశ్చర్యపడేవారు కావచ్చును. అనగా ఇవి కూడ పరీక్షలే. కొందరికి ఇది పరీక్ష సమయం అనిపించగా మరి కొందరికి వారి విశ్వాసపు ఆవశ్యకతగా భావించుకొనుంచుండిరి, ఆ భావన వలన వారు శత్రువుల ప్రాణాలను సైతం తీయదల్చిరి. హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) గారు మరల ఇట్లనిరి: నాకు నేటికి ఆ దృశ్యం గుర్తున్నది. ఆరోజు ఒక తీర్మానము వినిపించబడే రోజు. ఆ రోజులలోనే మన జమాఅత్ మిత్రులలో ఒకరు ప్రొఫేసర్ అని పిలువబడుచుండిరి. వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించక పూర్వం కార్డ్సు ఆడేవారు, అందులో వారికి చాలా ప్రావీణ్యత గలదు. చాలా తెలవి గలవారు. ఆ కార్డ్సు ఆట ద్వారా నెలకు కనీసం నాలుగు, ఐదు వందల రూపాయలు సంపాధించేవారు. కాని వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత ఆ ఆటను వదిలి వేసిరి. ( అహ్మదియులకు ఇది కూడ ఒక గుణపాఠం- పూర్వం ఆట ఆడే అలవాటు ఉన్నను, అహ్మదియుడైన తరువాత వదిలి వేసిరి) చిన్న పాటి కొట్టుతో జీవనం కొనసాగించు చుండిరి. వారికి హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పట్ల చాలా అభిమానం ఉండేది. అందువలనే వారు పేదరకమును కూడ చాలా సంతృప్తిగా భరించుచుండిరి. వారి స్వచ్ఛతకు గల ఒక ఉదా॥నను నేను మీకు వినిపించెదను అని హ(జత్ ముస్లేహ్ మౌవూద్ (ర.అ) ఇలా వినిపించ సాగిరి: వీరు లాహొూరు వెళ్ళి అచట ఒక దుఖానంను నడపసాగిరి, వచ్చిన కొనుగోలుదారులకు ప్రచారం చేసేవారు, ఒకవేళ

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 02 APR 2020 Issue No. 14.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

కొనుగోలు దారులలో ఎవరైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి చెడుగా మాట్లడినచో వారితో గొడవపడేవారు, ఒకరోజు ఖ్వాజా కమాలొద్దిన్ గారు ఈ విషయంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో మొరపెట్టుకొనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ప్రేమతో ప్రొఫేసర్ గారు మనకొరకు సన్నితత్వంను ఎంచుకొనుము అనే ఆజ్ఞాగలదు, మరియు ఇదియే అల్లాహ్ తాలా బోధన అని నచ్చజెప్పసాగిరి. ఒకవైపు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నచ్చజెప్పుచుండగా, మరో వైపు ప్రొఫేసర్ గారి ముఖం కోపంతో రగిలిపోసాగినది. గౌరవం వలన మధ్యలో మాట్లడలేదు కాని అంత వినిన తరువాత నేను ఈ హితోపదేశముపై ఆచరించలేనని సమాధానం ఇచ్చెను, మరల మీ పూజ్యులను అనగా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని ఏవరైన ఏదైన అనినచో మీరు ముబాహిల ( ఒకరి కొరకు మరొకరు శాపం పెట్టుట) కు సిద్దమవుతుంటారు, మరియు పుస్తకములు వ్రాస్తుంటారు. కాని మా పూజ్యులను ఇతరులు తిట్టుచున్నా మేము నిశబ్ధమును పాటించాలా? అని అడిగిరి. (హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఇలా పలితమును తీసిరి) చూడడానికి ఇది అగౌరవపర్చు విధానమే అయినను దీని ద్వారా వారి ప్రేమ బహిర్గతము అవుచున్నది. (మొత్తమునకు కేసును గూర్చి వివరించుచుంటిని –న్యాయమూర్తి తీర్పును వినిపించే రోజు) తీర్మానం వినిపించే సమయం వచ్చినప్పుడు న్యాయమూర్తి తప్పక శిక్ష విధించునని ప్రజలకు నమ్మకం ఉండెను. ఖైది చేయు తీర్మానం వినిపించుననుటలో కూడ ఏ మాత్రం అనుమానం లేకుండెను, మరోవైపు స్వచ్ఛతగల అహ్మదియులలో వారిని ఖైది చేయు తీర్మానం వినిపిస్తారని ఒక్క క్షణం కూడ ఊహించుకోలేక పోయిరి. ఆరోజు న్యాయస్థానం వద్ద భద్రత బలగాలను అధికంగా మోహరించిరి, బందోబస్తు ఎక్కువగా యుండెను . అనగా పోలిసులు అధికంగా యుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం న్యాయస్థానంలోనికి వెళ్ళినప్పుడు మిత్రులు ప్రొఫెసర్ గారిని బయటయే నిలిపిరి. ఎందుకనగా వారు ఉద్రేకమైన స్వభావికులై యుండిరి. ప్రొఫెసర్ గారికి ఒక పెద్ద రాయిని ఒక వృక్షము క్రింద దాచిపెట్టి యుండిరి. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఇట్లనిరి. ఒక పిచ్చి వాని వలె రోధించుచు, అరుపులు వేయుచు, ఒక్క సారిగా ఆవృక్షము వైపు వారు పరుగెత్తి రాయిని తీసుకొని వేగంగా న్యాయస్థానం వైపు పరుగెత్తిరి. జమాఅత్ సభ్యులు వారిని అడ్డుకొనక పోయినచో వారు న్యామూర్తి తల పగులగొట్టెవారు. న్యాయ మూర్తి తప్పక శిక్షించునని వారు భావించిరి. ఈ ఆలోచన ప్రభావం వలనే వారు కొట్టుటకు సంకల్పించిరి.

ఇటువంటి స్థితులలో కొందరి ప్రతి స్పందన ఈ విధముగానే యుండును. బలహీన విశ్వాసులు ధర్మభ్రష్ఠులగుదురు. విధేయుల విశ్వాసము పెరుగును. కాని అధికభావములు గలవారు ప్రొఫెసర్ గారివలె ప్రభావితమై , క్రోధోద్రిక్తులైతే తామే స్వయంగా ప్రతీకారం తీర్చుకునే అలోచన కల్గిన వారు కూడ యుందురు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధన, శిక్షణ మనకు ఆదర్శము, ఒక ప్రణాళిక, మనము సధా ఓర్పు, సహనంతో పని చేయాలని గుర్తుంచుకోవలెయును. నేడు కూడ ఇలాంటి సంఘటణలు జరుగుతుంటాయి. కాని అంతిమ పలితము అల్లాహ్ తాలా తెల్పిన విధముగా వెలుడును.(ఇన్షా అల్లాహ్) సహనం, దు:ఆతో పని చేసినవారు దీని దృశ్యములను తిలకరించుదురు.(ఇన్షా అల్లాహ్ )

కొన్ని రోజుల గూర్చి కొందరిలో అనుమానం ఉంటుంది ఆరోజు మంచిది కాదు, ఈ రోజు మంచిది అని అంటూంటారు, ఏరోజు ప్రయాణం చేయాలి ఏ రోజు ప్రయాణం చేయకూడదు అని చూసుకొంటు ఉంటారు, కొందరు ఈ విషయంపై ప్రశ్నలు వేస్తుంటారు, నన్ను కూడ ప్రశ్నిస్తుంటారు. కొన్ని సందర్భాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు లేదా హజ్రత్ అమ్మాజాన్ గారు సూచించినట్లు చెబుతుంటారు. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) హజ్రత్ అమ్మాజాన్ సూచనను గూర్చి ఇలా తెల్పిరి: హజ్రత్ అమ్మాజాన్ గారు వారి ఏదో ఒక స్వప్నం వలన లేదా వారిలో గల సంకోచం వలన మంగళవారం నన్ను ఎక్కడికి వెళనిచ్చేది కాదు. ఇది తల్లి ప్రేమ కావున హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఆ విషయంను వ్రాసిరి. వాస్తవానికి రోజుకు ఏ మాత్రం ప్రత్యేకత లేదు. అదేవిధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సూచన విషయంను కూడ హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు వివరించరి. హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు ఇలా తెల్పిరి: నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సూచన వలన మంగళవారము మంచిది కాదని చెప్పినట్లు ఏవరో ఒకరు నాతోనే అన్నారు. చెప్పేవారు హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారితో ఎలా చెప్పారనగా: మీరే ఏదో కార్యక్రమములో మంగళవారమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి దైవవాణి అందినది. లేదా ఏదైన మరో విషయం వలన వారు( అలైహిస్సలాం గారు) ఆ రోజును ఇష్టపడేవారు కాదని తెల్పిరనిరి. అందుకు హజ్రత్ ముస్లీహ్ మౌవూద్ (ర.అ) గారు నేను ఒక ఉల్లేఖనంను విశదీకరించితిని కాని మంగవారము మంచిది కాదని ఎక్కడ అనలేదు అని సమాధానం ఇచ్చిరి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైపు ఇలాంటి ఒక ఉల్లేఖనం చెప్పబడడం జరుగుతుంది. అందుకొరకే ఒకవేళ ఆ ఉల్లేఖనంను సరైనదేనని నమ్మినచో దాని అర్ధం ఏమనగా మంగళవారము వారి మరణం ఆసన్నమవ వలసినది కావున వారు ఆ రోజును ఇష్టపడేవారు కాదు. అయిన ఇది కేవలం వారి జీవితంకు సంబంధించినది దీనిని ఇతరులు ఎందుకు సాగదీసి మంగళవారము మంచిది కాదని ప్రచారం చేయుచున్నారు. వాస్తవానికి అల్లాహ్ నుండి ఏదైతే వస్తుందో దానిని చెడు అని అనడం మూర్ఖత్వం అవుతుంది. మిగిలినది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వైపు చూపబడే ఉల్లెఖనం, అది నిజమైనప్పటికి చేడు దినము అనగా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి మరణం మంగళవారము సంభవించినందన మంగళవారము వారికొరకు మంచిది కాదనిరి. వాస్తవానికి అల్లాహ్ తాలాయే స్వయంగా రోజలన్నింటిలో తన గుణాల శుభములను నింపినప్పుడు ఒక రోజు మంచిది, మరో రోజు చెడ్డదని ఎలా అనబడుతాయి. ఇలాంటి వాస్తవాల ముందు ఏదేని వ్యతిరేఖ ఉల్లేఖనం లభించినచో అప్పుడు కేవలం ఉల్లేఖుని అర్ధరహితముగా భావించాలే కాని అలాంటి ఉల్లేఖనమును అంగీకరించకూడదు. లేదా మనమందరం మానవులమైనందున కొన్నిఅపోహల వలన కిందరికి కొన్ని రోజులు కలసి రావని భావిస్తారు, అదే విధముగా ఏదో ముఖ్య కార్యనిర్వాహాణ తలపెట్ట దల్చినప్పుడు ఏదో ఆటంకం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కలిగి ఉండ వచ్చును.అది మంగళవారమై ఉండవచ్చును. అందుకే వారు ఆ సమయంలో ఆరోజు పట్ల అసంతృప్తి వ్యక్తపర్చ వచ్చును. ఇది మానవ నైజం. ఇందులో అశ్చర్యపడ వలసిన అవసరం లేదు. దీనిని ఉల్లేఖనంగా వ్యాపింప జేయనవసరం లేదు. ఈ విషయంలో చివరి నిర్ణయం ఏమిటనగా ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వ్యక్తి గతమైన విషయం, లేదా ఉల్లేఖుని అర్ధరహిత ఫలితమని భావించెదము. ఇక సమస్య పరంగా చూసినచో అల్లాహ్ తాలా ఖుర్ఆన్ కరీంలో రోజులన్ని శుభప్రధమైనవని తెల్పడం జరిగినది. కాని ముస్లింలు మాత్రం దుర్బుద్ధితో ఒక్కొక్క రోజును ఒక్కొక్క కారణంతో చెడ్డవిగా నిర్ణయిస్తు చివరికి వారు సంపూర్ణముగా చెడ్డవారైపోయారు, అంధాకారంలో చిక్కుకున్నారు.(సేకరణ : అల్ ఫజల్ 21 సెప్టెంబర్ 1960,)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz